## కేజ్రీవాల్ అరెస్ట్ చట్టబద్ధమని సుప్రీంకోర్టు చెప్పింది...

# సీఎంగా కొనసాగే హక్కు లేదు

ఢిల్లీ : ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ చట్టబద్ధమని, ఆయనపై అభియోగాలు చెల్లుబాటు అవుతాయని సుప్రీంకోర్టు చెప్పిందని ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా అన్నారు. కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరైన నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... షరతులతో కూడిన బెయిల్ రావడం పెద్ద విశేషం కాదన్నారు. తదుపరి విచారణ ఉంటుందని గుర్తు చేశారు. త్వరలో ఆయనకు శిక్షపడటం ఖాయమన్నారు. జయలలిత, లాలూ ప్రసాద్ యాదవ్, మధుకోడా వంటి ముఖ్యమంత్రుల జాబితాలో కేజ్రీవాల్ కూడా చేరారన్నారు. ఆయన బెయిల్‌పై బయటకు వచ్చినా మళ్లీ శిక్ష అనుభవించేందుకు జైలుకు వెళ్లే అవకాశం ఉందన్నారు. కేజ్రీవాల్‌కు సీఎంగా కొనసాగే నైతిక హక్కు లేదన్నారు. ముఖ్యమంత్రిగా చేయాల్సిన పని చేయలేనప్పుడు ఇక ఆ పదవి ఎందుకని ప్రశ్నించారు.

సీఎం పదవికి ఎందుకు రాజీనామా చేయడం లేదు: గౌరవ్ భాటియా

ఢిల్లీ మద్యం పాలసీ అవినీతి కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న అరవింద్ కేజ్రీవాల్ తన ముఖ్యమంత్రి పదవికి ఎందుకు రాజీనామా చేయడం లేదో చెప్పాలని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా ప్రశ్నించారు. కేజ్రీవాల్‌కు బెయిల్ రావడం పట్ల 'నిజాయతీ గెలిచింది' అంటూ ఆమ్ ఆద్మీ పార్టీ చేసిన ట్వీట్‌పై ఆయన మండిపడ్డారు. ఆమ్ ఆద్మీ పార్టీకి నైతికత లేదన్నారు. కేజ్రీవాల్ తన పదవిని ఎందుకు వదులుకోవడం లేదో చెప్పాలని నిలదీశారు. బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ అవినీతిని సహించదన్నారు. అవినీతిపరుడైన కేజ్రీవాల్ ఎప్పటికైనా తలవంచక తప్పదని హెచ్చరించారు. కేజ్రీవాల్ రాజీనామా చేయాలని త్వరలో ప్రజలే డిమాండ్ చేసే పరిస్థితి వస్తుందని జోస్యం చెప్పారు. కేజ్రీవాల్‌కు షరతులతో కూడిన బెయిల్ ఇచ్చారని గుర్తించాలన్నారు. కేజ్రీవాల్ ప్రస్తుతం నిందితుల కేటగిరీలో ఉన్నారని పేర్కొన్నారు. ఆయన పాస్‌పోర్ట్ కోర్టు వద్దనే ఉంటుందని, ఆయన విదేశాలకు వెళ్లలేరని చురక అంటించారు.

## వడ్డీ రేట్ల తగ్గింపుపై ఆర్బీఐ గవర్నర్ శక్తికాంతదాస్ కీలక వ్యాఖ్యలు

ఢిల్లీ: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) వడ్డీ రేట్లను తగ్గిస్తుందా? అంటే, అందుకు తొందరపడం లేదని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంతదాస్ వెల్లడించారు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పడుతుండటంతో యూరోపియన్ సెంట్రల్ బ్యాంకు కీలక వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. యూఎస్ ఫెడ్ రిజర్వ్ కూడా వడ్డీ రేట్లను తగ్గిస్తుందనే అంచనాల ఉన్నాయి. దీంతో భారత్ కూడా వడ్డీ రేట్లను తగ్గించవచ్చుననే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో... సింగపూర్‌లో నిర్వహించిన 'ఫ్యూచర్ ఆఫ్ ఫైనాన్స్ ఫోరమ్ 2024'లో పాల్గొన్న శక్తికాంతదాస్ మాట్లాడుతూ... ఇటీవలి కాలంలో ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టినప్పటికీ వడ్డీ రేట్లను తగ్గించేందుకు తాము తొందరపడటం లేదన్నారు. ద్రవ్యోల్బణం 2-6 శాతం మధ్య ఉంచాలన్న తమ లక్ష్యాన్ని చేరుకున్నామన్నారు. అయితే తమ లక్ష్యం 4 శాతంగా ఉందన్నారు. పరపతి విధాన సమీక్ష నిర్ణయాలలోనూ దీనిపై చర్చించామన్నారు. ద్రవ్యోల్బణం అంశంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దేశీయ వృద్ధిలో ప్రైవేటు వినియోగం, పెట్టుబడులది కీలకపాత్ర అన్నారు. కరోనా తర్వాత భారత ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభం నుంచి బయటపడి వేగంగా పుంజుకుందన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 7.2 శాతం జీడీపీ వృద్ధి నమోదు కావొచ్చని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. ప్రపంచ రుణాలు పెరగడంపై శక్తికాంతదాస్ ఆందోళన వ్యక్తం చేశారు.

## కోల్‌కతా వైద్యురాలిపై హత్యాచారం కేసులో కీలక పరిణామం

ఢిల్లీ : కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ-హాస్పిటల్ ట్రైనీ వైద్యురాలిపై హత్యాచారం కేసులో ఇవాళ (శుక్రవారం) కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్‌పై నార్కో అనాలిసిస్ టెస్ట్ నిర్వహించేందుకు సీబీఐ అనుమతి కోరగా కోర్టు నిరాకరించింది. నిందితుడు సంజయ్ రాయ్ కొన్ని వాస్తవాలను దాస్తున్నాడని, పాలిగ్రాఫ్ టెస్టులో ఈ విషయం ప్రతిబింబించిందని సీబీఐ వర్గాలు చెబుతున్నాయి. అందుకే నార్కో అనాలిసిస్ టెస్ట్ చేయాలనుకుంటున్నామని, ఈ మేరకు అనుమతి ఇవ్వాలంటూ కోల్‌కతాలోని సీల్దా కోర్టును ఇవాళ ఉదయం సీబీఐ కోరింది. అభ్యర్థనను పరిశీలించిన న్యాయస్థానం నార్కో అనాలిసిస్ టెస్టుకు అభ్యంతరం వ్యక్తం చేసింది. సీల్దా కోర్టు న్యాయమూర్తి సంజయ్ రాయ్‌తో మాట్లాడిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న సంజయ్ రాయ్ నిజం చెబుతున్నాడో లేదో క్రాస్-చెక్ చేయడానికి నార్కో అనాలిసిస్ టెస్ట్ చేయాలనుకున్నామని సీబీఐ అధికారి ఒకరు పేర్కొన్నారు. అతడు చెప్పే విషయాలను ధృవీకరించడానికి నార్కో పరీక్ష తమకు సాయపడుతుందని సదరు అధికారి తెలిపారు. నార్కో అనాలిసిస్ టెస్ట్‌లో సోడియం పెంటోథాల్ అనే డ్రగ్‌ను వ్యక్తి శరీరంలోకి ఇంజెక్ట్ చేస్తారని, మైకం కలిగించే స్థితికి తీసుకెళ్లి ఆలోచనలను తటస్థీకరిస్తారని సీబీఐ అధికారి ఒకరు చెప్పారు. నార్కో అనాలిసిస్ టెస్టులు జరిపిన ఎక్కువ సందర్భాల్లో నిందితులు అసలైన సమాచారాన్ని ఇస్తారని తెలిపారు. కాగా ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజ్-హాస్పిటల్‌లో ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారం కేసులో నిందితుడు సంజయ్ రాయ్ ఆగస్టు 10న అరెస్టు అయ్యాడు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ కేసులో ఏకైక నిందితుడిగా ఉన్న అతడు ప్రస్తుతం కోల్‌కతా ప్రెసిడెన్సీ జైలులో ఉన్నాడు. అతడి బెయిల్ పిటిషన్ గతవారమే తిరస్కరణకు గురైంది. కోర్టు అతడి కస్టడీని సెప్టెంబర్ 20 వరకు పొడిగించింది. కాగా ఈ కేసులో ఫోరెన్సిక్ ఆధారాలపై సీబీఐ దృష్టి సారించింది. బాధిత వైద్యురాలి శరీరంపై ఉన్న గాట్ల గుర్తులతో సరిపోల్చేందుకు సీబీఐ గురువారం రాయ్ నుంచి దంత ముద్రలు, లాలాజల నమూనాలను సేకరించింది.

## వారికి ప్రధాని మోదీ రూ.5 లక్షల ఆరోగ్య బీమా కల్పించారు: కిషన్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

ఈ మేరకు ఆయన ఓ ప్రకటనను విడుదల చేశారు. వయోవృద్ధుల సంక్షేమానికి ప్రధాని మోదీ ఆపన్న హస్తం అందించారన్నారు. అందుకే ఈ ఆరోగ్య బీమాను తీసుకువచ్చారని తెలిపారు. దీంతో పేద, మధ్యతరగతి, ధనిక అనే తేడా లేకుండా 6 కోట్ల మంది వయోవృద్ధులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. రానున్న రెండేళ్లలో ఈ పథకంపై రూ.3,437 కోట్లను కేంద్రం ఖర్చు చేయనుందన్నారు. దీంతో తెలంగాణ నుంచి మరో 10 లక్షలమంది వయోవృద్ధులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. 70 ఏళ్లు దాటిన వారందరికీ ఈ పథకం వర్తిస్తుందని వెల్లడించారు. ఇందుకోసం ప్రత్యేక గుర్తింపులు కార్డులు ఇస్తామని తెలిపారు. ఇప్పటికే ఆయుష్మాన్ భారత్ పరిధిలో ఉన్న కుటుంబాల్లోని 70 ఏళ్లు దాటిన వయోవృద్ధులకు అదనంగా ఏడాదికి రూ.5 లక్షల టాప్ అప్ కవర్ ఇవ్వనున్నట్లు చెప్పారు. వయోవృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్న ప్రధాని మోదీకి కిషన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తెలుగు రాష్ట్రాలకు ప్రధాని మోదీ వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కానుక అందించారని కిషన్ రెడ్డి తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో ఈ నెల 16న మరో రెండు కొత్త వందేభారత్ రైళ్లు ప్రారంభించనున్నట్లు చెప్పారు. నాగపూర్-హైదరాబాద్, దుర్గ్-విశాఖ మధ్య రెండు వందేభారత్ రైళ్లు పరుగులు పెట్టనున్నట్లు చెప్పారు. ఢిల్లీ తర్వాత హైదరాబాద్ నుంచి అత్యధిక వందేభారత్ రైళ్లు నడుస్తున్నట్లు చెప్పారు.

## కేదార్‌నాథ్‌లో చిక్కుకున్న యాత్రికులను సురక్షితంగా తీసుకొస్తాం: మంత్రి లోకేశ్



ఢిల్లీ: కేదార్ నాథ్ లో చిక్కుకున్న దాదాపు 20 మంది ఏపీ యాత్రికులను సురక్షితంగా స్వస్థలాలకు తీసుకు వచ్చేందుకు మంత్రి నారా లోకేశ్ చర్యలు చేపట్టారు. ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాల కారణంగా వారు అక్కడ చిక్కుకుపోయారు. తమ సమస్యను యాత్రికులు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ (ట్విట్టర్) ద్వారా మంత్రి లోకేశ్ కు తెలియజేశారు. భోజనం కూడా దొరక్క ఇబ్బంది పడుతున్న తమను ప్రభుత్వం ఆదుకోవాలంటూ విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన మంత్రి లోకేశ్ ప్రభుత్వం తరఫున ప్రత్యేక బృందం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందరూ సురక్షితంగా తిరిగి వచ్చేలా తాను బాధ్యత తీసుకుని దగ్గరుండి పర్యవేక్షిస్తానని హామీ ఇచ్చారు. "కేదార్ నాథ్?లో చిక్కుకున్న తెలుగు యాత్రికులను సురక్షితంగా స్వస్థలాలకు రప్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడుతున్నాం. ఈ లోగా వారికి ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉత్తరాఖండ్ ప్రభుత్వ సహకారాన్ని కోరాం. కేదార్ నాథ్ లో చిక్కుకున్న యాత్రికులు, వారి కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండండి" అని మంత్రి లోకేశ్ భరోసా ఇచ్చారు. మరోవైపు టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కేదార్‌నాథ్‌లో చిక్కుకున్న యాత్రికులకు ఫోన్‌చేసి మాట్లాడారు. అక్కడి నుంచి సురక్షితంగా తరలించేందుకు అధికారులతో మాట్లాడామని, యాత్రికులు ధైర్యంగా ఉండాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# బాబు వ్యూహం మారితేనే నిధుల వరద..!


మొదటి పేజి తరువాయి



దీంతో చంద్రబాబు ఆయా ప్రాంతాల్లో ఎక్కడకు వెళ్లినా.. సాయం కోసం అర్థిస్తున్న చేతులే కనిపిస్తున్నాయి. తమను ఆదుకోవాలన్న ఆవేదనే వినిపిస్తోంది. అధికారం చేపట్టిన మూడు మాసాల్లోనే ఇంత విపత్తును ఎదుర్కొనాల్సి రావడం నిజంగానే.. ఎంత అనుభవం ఉన్న నాయకుడికైనా ఇబ్బందే. పైగా గత ప్రభుత్వం ఖజానాను ఖాళీ చేసిందని.. చంద్రబాబు పదే పదే చెబుతున్నారు. అయినా.. కష్టం లో ఉన్నవారికి ఇవన్నీ కనిపించవు. వారికి కావాల్సింది చేయాల్సిందే. ఈ నేపథ్యంలో చంద్రబాబు తన వ్యూహం మార్చుకుంటే తప్ప.. రాష్ట్రంలో నిధుల వరద పారేలా కనిపించడం లేదని అంటున్నారు పరిశీలకులు. ప్రస్తుతం కేంద్రంలో పొత్తు పెట్టుకున్న చంద్రబాబు..అ నేక సందర్భాల్లో ఢిల్లీ వెళ్లారు. పోలవరానికి నిధులు, అమరావతి నిర్మాణం వంటివాటిపై స్పందించారు. అయితే..ఇప్పుడు ఆ రెంటికీ మించిన కష్టంలో ప్రజలు వున్నారు. వీరిని ఇప్పుడు సంతృప్తి కర స్థాయిలో ఆదుకోకపోతే.. చంద్రబాబుకు డ్యామేజీ మిగిలిపోతుంది. వచ్చే నాలుగున్నరేళ్లు.. ఆయన ఏం చేశారు.. ఏం చేస్తారు? అనేది ఎలా ఉన్నా.. ఇప్పుడు ప్రజలకు వచ్చిన కష్టం తీర్చడం ముఖ్యం. ఈ నేపథ్యంలో కేవలం నివేదికలు ఇచ్చి మౌనంగా ఉంటే కుదరదని, నేరుగా ఢిల్లీకి వెళ్లి అవసరమైతే.. రెండు రోజులు తిష్టవేసి అయినా.. నిధులు సాధించాలని పరిశీలకులు చెబుతున్నారు. నిజానికి ఇప్పుడు చంద్రబాబు చేతిలో 15 మంది ఎంపీలు ఉన్నారు. మిత్రపక్షాలు జనసేనకు ఇద్దరు, బీజేపీకి నలుగురు ఎంపీలు ఉన్నారు. వీరందరినీ కలుపుకొని ఆయన ఢిల్లీకి వెళ్లి కూర్చుంటే తప్ప.. ఆయన ఆశించిన విధంగా నిధులు వచ్చే పరిస్థితి లేదు. కేంద్ర బృందాలు వచ్చి.. అవి సిఫారసులు చేసి.. ఆ తర్వాత నిధులు తెచ్చుకుందా మంటే.. పుణ్యకాలం గడిచిపోతుంది. దీంతో ప్రజల్లో అసంతృప్తి ప్రబలుతుంది. అప్పుడు ఎంత సాయం చేసినా.. పెదవి విరుపులే కనిపిస్తాయి. కాబట్టి.. చంద్రబాబు గేర్ తో పాటు వ్యూహం కూడా మార్చుకుంటే పని జరుగుతుందని అంటున్నారు పరిశీలకులు.

# ఎస్సీ వర్గీకరణ.. ఏపీలో అలా.. తెలంగాణలో ఇలా.. !

మొదటి పేజి తరువాయి





అయితే.. ఎవరినీ నొప్పించకుండా జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలని మాత్రం తేల్చి చెప్పింది. అన్ని వర్గాల ను ప్రాధాన్య అంశంగా తీసుకుని.. వర్గీకరణ చేయాల్సి ఉందని పేర్కొంది. ఇదేసమయంలో రాజకీయ జోక్యానికి తావు ఉండరాదని కూడా స్పష్టం చేసింది. ఇదేసమయంలో తేడావస్తే.. తాము జోక్యం చేసు కుంటామని కూడా సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం దీనిపై అధ్యయనం చేస్తోంది. ఎలా వర్గీకరించాలన్న విషయం పై ఏపీ సీఎం చంద్రబాబు ఒక నిర్ణయానికి వచ్చారు. జిల్లాలను యూనిట్‌గా తీసుకుని ఏపీలో వర్గీకరణ చేయాలని భావిస్తున్నారు. దీనికి కారణం.. కొన్ని కొన్ని జిల్లాల్లో మాల సామాజిక వర్గం ఎక్కువగా ఉంది. మరికొన్ని చోట్ల మాదిగలు ఎక్కువగా ఉన్నారు. దీంతో వారిలో ఎవరికీ ఇబ్బందులు లేకుండా.. వ్యవహరించాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే.. ఇప్పుడు తెలంగాణ విషయానికి వస్తే.. సీఎం రేవంత్ రెడ్డి మరో నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని వర్గీకరణ చేయాలని భావిస్తున్నారు. తెలంగాణలో మాదిగ సమాజం ఎక్కువగా ఉన్నందున.. ఎక్కువ మందికి మేలు చేయాలన్న సంకల్పం ఉండి ఉంటుంది. ఈ నేపథ్యంలో తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి కమిటీని ఏర్పాటు చేశారు. దీనికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నేతృత్వం వహించనున్నారు. మొత్తం ఆరుగురితో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ ఆరుగురిలో దామోదర రాజనరసింహ(ఎస్సీ), దుద్దిళ్ల శ్రీధర్‌బాబు(ఓసీ), పొన్నం ప్రభాకర్(బీసీ), సీతక్క(ఎస్టీ), మల్లు రవి(ఎంపీ-ఎస్సీ)లు ఉన్నారు. వీరు అధ్యయనం చేసి.. ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన నివేదికను రూపొందిస్తారు. దీనిని అసెంబ్లీలో పెట్టి ఆమోదించిన తర్వాత.. వర్గీకరణకు శ్రీకారం చుడతారు. అయితే.. అభ్యంతరాలు.. సూచనలు అనేవి ఈ కమిటీకే చెప్పాల్సి ఉంటుంది. అదేసమయంలో ఈ కమిటీ ఎస్సీ సంఘాల నాయకులతో సమావేశాలు నిర్వహించి.. వారి అభిప్రాయాలను తెలుసుకుంటుంది.

# తేనె తుట్టె కదిపిన కాంగ్రెస్..!!

మొదటి పేజి తరువాయి

వారిని ఉద్దేశించి ప్రసం గించారు. ఆ సమయంలో రిజర్వేషన్ల అంశం ప్రస్తావనకు వచ్చింది. భారత్‌లో అందరికీ సమాన అవకాశాలు లభించినప్పుడు రిజర్వేషన్లను రద్దు చేస్తామని రాహుల్ గాంధీ తేల్చి చెప్పారు. ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లేవనీ వివరించారు. కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ సభ్యుడిగా, ఆ పార్టీ ప్రతిపక్ష నేతగా ఆయన ఈ వ్యాఖ్యలు కలకలం రేపాయి. రిజర్వేషన్ల రద్దు వ్యవహారం కాంగ్రెస్ పార్టీ నిర్ణయమేననే చర్చకు తావిచ్చినట్టయింది. రిజర్వేషన్ల కొనసాగింపుపై తన విధానపరమైన నిర్ణయం ఏమిటో రాహుల్ గ్షాంధీ చెప్పకనే చెప్పారనే అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. ఇది- దేశ సామాజిక సమతౌల్యాన్ని దెబ్బ తీస్తుందని, రిజర్వేషన్ల వల్ల లబ్ది పొందుతున్న వారి విస్తృత ప్రయోజనాలకు విఘాతంలా పరిణమిస్తుందనే ఆందోళనలకు తెర తీసినట్టయింది. జాతీయ స్థాయిలో పలు రాజకీయ పార్టీలు దీనిపై స్పందించాయి. రాహుల్ వ్యాఖ్యలను తప్పుపట్టాయి. నిజానికి- రిజర్వేషన్లతో కాంగ్రెస్ పార్టీకి సంక్లిష్టమైన సంబంధం ఉంది. రిజర్వేషన్లను అమలు చేసే విషయంలో తరచుగా అట్టడుగు వర్గాల ఛాంపియన్‌గా నిలుస్తుంటుంది. చరిత్రను నిశితంగా పరిశీలించగలిగితే మాత్రం కొన్ని లోపాలు ప్రస్ఫుటంగా కనిపిస్తాయనడంలో సందేహాలు అక్కర్లేదు. రిజర్వేషన్ల విషయంలో పార్టీ వ్యవస్థాపకుడు, తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ విస్తృతమైన ప్రయోజనాలను అమలు చేయడానికి వెనుకాడారు. అనంతరం ఇందిరా గాంధీ పదవీకాలం కూడా కీలకమైన రిజర్వేషన్ల విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరించారనే అభిప్రాయాలు ఉన్నాయి. మాజీ ప్రధాని, రాహుల్ గాంధీ తండ్రి రాజీవ్ గాంధీ ఓబీసీలను మూరు?లుగా అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. రిజర్వేషన్లపై రాహుల్ గాంధీ చేసిన తాజా వ్యాఖ్యలపై ప్రముఖ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వంటి అట్టడుగు వర్గాలకు నిజమైన సాధికారత కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ నిబద్ధతపై ప్రశ్నలను లేవనెత్తారు. రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకి అంటూ ఆరోపించారు. రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు దీనికి అద్దం పట్టినట్టయింది. అవకాశం ఇస్తే రిజర్వేషన్ విధానాలను రద్దు చేయడానికి లేదా వాటి ప్రయోజనాల్లో కోత పెట్టడానికి కాంగ్రెస్ సిద్ధంగా ఉంటుందనే భయాలను రేకెత్తించింది. రిజర్వేషన్ల రద్దు వ్యవహారం సామాజిక సమతౌల్యాన్ని దెబ్బతీస్తుందనే ఆందోళనలకు ఆజ్యం పోసినట్టయింది. దశాబ్దాలుగా ఆర్థిక, సామాజిక సంస్కరణలు ఉన్నప్పటికీ, కుల ఆధారిత అసమానత అనేది ఇంకా కొనసాగుతోందనేది కఠోర సత్యం. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్ల.. వారికి ఎంతో ప్రయోజనకారిగా, ఆ అసమానతలను తొలగించేదిగా ఉంటూ వస్తోంది. వెనుకబడిన వర్గాలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యాలలో అవకాశాలను కల్పిస్తోంది. కులం, సామాజిక, ఆర్థిక స్థితి అనేది- కోట్లాది మందికి విద్య, ఉపాధి, ప్రాథమిక హక్కుల రంగాల్లో సమాన అవకాశాలను కల్పించలేకపోతోంది. అలాంటి సందర్భంలో ఆ సామాజిక వర్గాల వారికి సాధికారత కోసం చారిత్రక తప్పులను సరిదిద్దడం అవసరం. ఈ సమానత్వం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనేక విధానపరమైన నిర్ణయాలను తీసుకుంటోంది. దానికి అనుగుణంగా పథకాలను ప్రవేశపెడుతోంది. ఆ అసమానతలను తొలగించడానికి కృషి చేస్తోంది. 2005 డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 93వ సవరణ.. రాజ్యాంగబద్ధంగా మైనారిటీ సంస్థలకు లభించాల్సిన రిజర్వేషన్ల నుంచి మినహాయించింది. ఈ చర్య చారిత్రాత్మకంగా అట్టడుగున ఉన్న సామాజిక వర్గాల కంటే మైనారిటీలకు అనుకూలంగా ఉండటం ద్వారా రాజకీయ లబ్దిని పొందే ప్రయత్నంగా భావించారు. దీనికితోడు- అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ, జామియా మిలియా ఇస్లామియా వంటి ప్రభుత్వ విద్యాసంస్థల్లో రిజర్వేషన్లను కాంగ్రెస్ అమలు చేయడం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు ఉన్నత విద్యను మరింత దూరం చేసింది.

అన్ని సామాజిక వర్గాల వారి విస్తృత ప్రయోజనాల కంటే కూడా మైనారిటీల బుజ్జగింపునకు అధిక ప్రాధాన్యతను ఇచ్చినట్టయింది. రాహుల్ గాంధీతో సహా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ ఓట్లను, ముఖ్యంగా ముస్లింలను ఏకం చేస్తూ హిందూ సామాజిక వర్గాల వారిని విభజించడానికి రిజర్వేషన్లను ఒక సాధనంగా చూస్తోందనే విమర్శలు ఉన్నాయి. రాహుల్ గాంధీ వ్యాఖ్యలు ఉద్దేశపూరకమా? కాదా? అనేది పక్కనపెడితే దేశంలో అన్ని సామాజిక వర్గాల విస్తృత ప్రయోజనాల భవిష్యత్తు ఎలా ఉండబోతోందనే చర్చల తెర తీసింది. భవిష్యత్తులో రిజర్వేషన్లను రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ నిజంగా భావిస్తోన్నట్లయితే- అది దేశ సామాజిక నిర్మాణాన్ని పతనం చేస్తుందనే ఆందోళనలు ఉన్నాయి. ఏది ఏమైనప్పటికీ- న్యాయబద్ధత సాధించిన అనంతరం రిజర్వేషన్లను రద్దు చేయడం అనే భావన ఓ సమస్యాత్మకమైనదే. అతి పెద్ద ప్రజాస్వామ్య, వైవిధ్య భరిత సమాజంలో రిజర్వేషన్లను రద్దు చేయాలనే ఆలోచన రావడం.. దశాబ్దాల పురోగతికి విఘాతంలా మారే ప్రమాదం లేకపోలేదు. దీనివల్ల సమాజంలో అత్యంత వెనుకబడిన వాళ్లు.. మరింత అణచివేతకు గురి అవుతారు.

## చిన్న పరిశ్రమల నిర్వాహకులకు చంద్రబాబు గుడ్ న్యూస్

మొదటి పేజి తరువాయి

రూపాయలను చిన్న పరిశ్రమలకు కేటాయిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఈ నిధికి రూ.900 కోట్లు అందుతాయని చెప్పారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమ (ఎంఎస్ఎంఈ) లకు కొల్లేటరల్ సెక్యూరిటీ లేకుండా రుణాలు ఇవ్వడానికి, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పరిశ్రమలకు చేయూత అందించడానికి ఈ నిధి ఉపకరిస్తుందని సీఎం పేర్కొన్నారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం ఎంఎస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల అభివృద్ధిపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఎంఎస్ఎంఈల ప్రోత్సాహకానికి త్వరలో కొత్త విధానాన్ని అందుబాటులోకి తెస్తామని తెలిపారు. రాష్ట్రంలో చిన్న పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే వారికి ప్రాథమిక సమాచారం అందుబాటులో ఉండేలా టీసీఎస్ రూపొందిస్తున్న ఎంఎస్ఎంఈ వన్ యాప్ ను రెండు నెలల్లో అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. చిన్న పరిశ్రమల కోసం ప్రతి జిల్లాలో కనీసం రెండు ఎంఎస్ఎంఈ పార్కుల చొప్పున 50 పార్కులను రంగాల వారీగా అభివృద్ధి చేస్తామని సీఎం తెలిపారు. రాష్ట్రంలో చిన్న పరిశ్రమల డేటా బ్యాంక్ కోసం కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో రైజింగ్ అండ్ యాక్సెలరేటింగ్ ఎంఎస్ఎంఈ పెర్ఫార్మెన్స్ (రాంప్) కార్యక్రమాన్ని అక్టోబర్ 2న ప్రారంభిస్తామని వెల్లడించారు. గత ప్రభుత్వంలో టెక్నాలజీ సెంటర్ ను కొప్పర్తికి మార్చారని, దాన్ని తిరిగి అమరావతికి తీసుకువస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఉమ్మడి రాష్ట్ర ప్రాతిపదికన డెవలప్‌మెంట్ ఫెసిలిటేషన్ ఆఫీసర్ (డీఎఫ్‌వో) కార్యాలయం హైదరాబాద్ లో ఉండటంతో ఎంఎస్ఎంఈలకు అనుమతుల కోసం అక్కడికి వెళ్లాల్సి వస్తోందని, అందుకే విజయవాడలో డీఎఫ్ఓ కార్యాలయం ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరతామని సీఎం చంద్రబాబు తెలిపారు.

## ఆంధ్ర ఓటర్లను బీఆర్ఎస్ కు దూరం చేసే కుట్ర జరుగుతోంది: కౌశిక్ రెడ్డి

మొదటి పేజి తరువాయి



కలగలేదని చెప్పారు. సెటిలర్ల కాలిలో ముల్లు గుచ్చుకుంటే తన పంటితో తీస్తానని కేసీఆర్ అన్నారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలంటే కేసీఆర్ కు, బీఆర్ఎస్ నేతలకు గౌరవమని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీచమైన రాజకీయాల వల్ల సెటిలర్లు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సెటిలర్స్ అనే పదాన్ని తాను వాడలేదని... తాను ఆంధ్రా అనే పదాన్ని వాడి ఉంటే... అది తనకు, అరికెపూడి గాంధీకి వ్యక్తిగతమని కౌశిక్ రెడ్డి చెప్పారు. సెటిలర్లను కేసీఆర్ కంటికి రెప్పలా చూసుకున్నారని... అందుకే హైదరాబాద్ లో సెటిలర్స్ అంతా బీఆర్ఎస్ కు మద్దతుగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ మంత్రులు కూడా తన స్థాయికి దిగజారిపోయారని కౌశిక్ ఎద్దేవా చేశారు. రేవంత్ ప్రభుత్వ రౌడీయిజాన్ని ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్ నేతలపై ప్రభుత్వం దౌర్జన్యం చేస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వచ్చేంత వరకు పోరాటం ఆపేది లేదని అన్నారు. పోలీసుల అండతో ప్రభుత్వాన్ని నడపలేరని చెప్పారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోతే కాంగ్రెస్ నేతలు రోడ్లపై తిరగలేరని హెచ్చరించారు. తనకు అండగా నిలిచిన కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు, బీఆర్ఎస్ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు.

## డీజీపీ, పోలీస్ ఉన్నతాధికారులకు హరీశ్ రావు సూచన

మొదటి పేజి తరువాయి

ఉన్నతాధికారులకు బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు సూచించారు. కోకాపేటలోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... డీజీపీ అనేది అత్యున్నత స్థాయి, గౌరవప్రదమైన పోస్టు అని, ఈ పదవిలో ఉన్నప్పుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. రేవంత్ రెడ్డి గురించి తెలిసిందేనని... గతంలో ఆయనను హౌస్ అరెస్ట్ చేయడానికి వెళితే పోలీసులను తిట్టారని ఆరోపించారు. ఆ వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో కూడా వైరల్‌గా మారాయని పేర్కొన్నారు. కానీ బీఆర్ఎస్ నేతలు మాత్రం పోలీసులకు సహకరిస్తున్నారని తెలిపారు. కాబట్టి రేవంత్ రెడ్డి మాటలను అనుసరించవద్దని కోరారు. తప్పు చేయాలని రేవంత్ చెప్పినా చట్టబద్ధంగా వ్యవహరించాలని హితవు పలికారు. నిన్న అరికెపూడి గాంధీని ఆపకుండా... ఈ రోజు తమను ఆపడం ఏమిటని ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డి ఇంటికి పంపించి దాడి చేయించినప్పుడు లా అండ్ ఆర్డర్ ఏమైందో చెప్పాలన్నారు. రేవంత్ రెడ్డి విసిరే ప్రతి రాయి తమకు పునాదిరాయిగా మారుతుందన్నారు. రాళ్ల దాడులకు భయపడతామని అనుకుంటే పొరపాటు అన్నారు. పోరాటాలు తమకు కొత్తేమీ కాదన్నారు. తెలంగాణ గురించి బాధ్యతగా ఆలోచిస్తామన్నారు. పార్టీ ఫిరాయింపుల విషయంలో హైకోర్టు మొట్టికాయలు వేసిందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి అన్నీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. ఒక సమస్య నుంచి తప్పించుకోవడానికి మరో సమస్యను సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పార్టీకి రాజకీయం కంటే రాష్ట్రం ముఖ్యమన్నారు.

## రేవంత్ చూపు 'అధినేత' వైపే.. 'కుట్ర' నిజమైతే కష్టమే !

మొదటి పేజి తరువాయి

వ్యాఖ్యలు.. క్షేత్రస్థాయిలో ప్రభావం చూపి తే.. అవి మరో ఉద్యమానికి దారి తీసే అవకాశం లేకపోలేదని.. ప్రభుత్వం భావిస్తోంది. అందుకే.. ముందుగానే అలెర్ట్ అయింది. ఒకవైపు ఎమ్మెల్యేల ఫిరాయింపులపై న్యాయ పోరాటం చేస్తున్న బీఆర్ ఎస్.. ఇలాంటి సమయంలో వ్యవహరిస్తున్న తీరు ఆక్షేపణీయంగా మారింది. దీని వెనుక ఏదో దురుద్దేశం ఉందని కూడా చర్చ సాగుతోంది. రేవంత్‌రెడ్డి సర్కారు కూలిపోతుందని.. మూణ్ణాళ్ల ముచ్చటేనని బీఆర్ ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ గతంలోనే కాదు.. ఆయన మీడియా ముందుకు ఎప్పుడు వచ్చినా వినిపిస్తున్న మాట.

అయితే.. ఈ వ్యాఖ్యలను అందరూ లైట్ తీసుకున్నారు. మరోవైపు.. కేసీఆర్ ఏమైనా చేయొచ్చన్న భావన ఉందేమో.. రేవంత్ ఫిరాయింపులను ప్రోత్సహించారన్నవాదన వినిపించింది.

ఈ ఫిరాయింపులపైనే బీఆర్ ఎస్ న్యాయ పోరాటం చేస్తోంది. అయితే.. ఈ విషయం ఇప్పట్లో తేలేలా కనిపించడం లేదు. ఈ క్రమంలో పాడి కౌశిక్‌రెడ్డి %--%స్థానికేతరులకు అసెంబ్లీలో చోటు లేదు%--% అని వ్యాఖ్యానించడం.. కలకలం రేపింది. ఆ వెంటనే సీఎం రేవంత్ కూడా రియాక్ట్ అయ్యారు. స్థానికేతరుల ఓట్లు కావాలికానీ.. సీట్లు ఇవ్వకూడదా? అని ఆయన నిలదీశారు. ఇంతలోనే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి బీఆర్ ఎస్ నేతలు పిలుపునిచ్చారు. దీనిని సమర్థంగా ఎదుర్కొనేందుకు రేవంత్‌రెడ్డి సర్కారు అడుగులు వేసింది. అయితే.. ఇప్పుడు అసలు స్టోరీపై సీఎం దృష్టి పెస్తోంది.ట్టినట్టు తెలు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిని వ్యూహాత్మకంగా మాజీ సీఎం రంగంలోకిదింపారని ఆయన భావిస్తున్నారు. కేసీఆర్ చెప్పకుండా.. ఇలాంటి వ్యాఖ్యలు చేసే ధైర్యం.. సాహసం పాడికి లేవని.. ఈ మొత్తం వ్యవహారం వెనుక.. అధినేతే ఉన్నారని ఆయన భావిస్తున్నట్టు తెలుస్తోంది. తన ప్రభుత్వాన్ని కూల్చేందుకు.. రాష్ట్రంలో మరోసారి నాన్ లోకల్-లోకల్ ఉద్యమం తీసుకు వస్తున్నారా? అనే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ కుట్ర నిజమైతే.. కేసీఆర్‌ను సైతం అరెస్టు చేసేఅవకాశం ఉందని పార్టీ వర్గాల మధ్య చర్చగా మారింది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# రోడ్లపై ఉన్న పశువులను తరలించిన నగర పాలక సిబ్బంది

## రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ సి హెచ్ శ్రీకాంత్



రామగుండం,(శుభోదయం న్యూస్) : రోడ్లపై తిరుగుతున్న పశువులను నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో బంజరు దొడ్డికి తరలించిన నేపథ్యంలో రెండు రోజుల్లోగా యజమానులు జరిమానా చెల్లించి, మరల రోడ్లపై వదలమని వ్రాతపూర్వకంగా హామీపత్రం ఇచ్చి తీసుకువెళ్లవచ్చని రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ సి హెచ్ శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. గడువు తేదీ దాటిన తరువాత వాటిని ఇతర ప్రాంతాల్లోని గోశాలలకు తరలించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇతర ప్రాంతాల్లోని గోశాలలకు తరలించిన పశువులను యజమానులు తిరిగి పొందడం కష్టమవుతుందని ఆయన తెలిపారు.

# బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్..



రేగొండ, (శుభోదయం న్యూస్): రేగొండ మండలంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్టును నిరసిస్తూ నిరసనలు ,ధర్నాలు చేస్తారని పోలీసులు బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్ట్ చేశారు. అరెస్టుకు నిరసనకు దిగుతారానే ఉద్దేశంతో ముందస్తుగా పోలీసులు బుధవారం రాత్రి నుంచి గాలింపు చర్యలు చేపట్టి బిఆర్ఎస్ నాయకులు ఇల్లల నుంచి తీసుకెళ్లి ముందస్తు అరెస్టులు చేశారు. పోలీసులు ముందస్తు అరెస్టు చేసిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు అంకం రాజేందర్ సహా మాజీ సర్పంచులు దగ్గు వెంకటేశ్వరరావు, బొక్క భాస్కర్ , పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, మాజీ ఆలయ చైర్మన్ కొలుగోరి రాజేశ్వరరావు, బీసీ మండల అధ్యక్షులు బండి రమేష్ గౌడ్, గంపల లింగన్న, గోగుల చంద్రకర్ రెడ్డి, లింగంపల్లి గోపాల్ రావు తదితరులను స్థానిక ఎస్సై సందీప్ కుమార్ ఆధ్వర్యంలో ముందస్తు అరెస్టు చేసి సొంతపుచికత్తుపై విడుదల విడిచిపెట్టారు. విడుదల అనంతరం మండల పార్టీ అధ్యక్షులు అంకం రాజేందర్ మట్లాడుతూ.. అక్రమంగా అరెస్ట్ చేయడం అన్యాయమని, ఇంట్లో ఉన్న వాళ్లని అరెస్ట్ చేయడం ఏంటని బి ఆర్ ఎస్ పార్టీ రేగొండ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుల ఉందని ఆయన విమర్శించారు.

# అక్బరుపేట-భూంపల్లి మండల బిఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్ ): బి.ఆర్.ఎస్.కాంగ్రెస్ ఎమ్మెల్యేలకి జరుగుతున్న ఘటనలో ఈ రోజు ఉదయం పోలీసులు అక్బరుపేట-భూంపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జిడిపల్లి రవి పిఏసీఎస్ చైర్మన్ శేర్ల కైలాష్ తో పాటు సీనియర్ నాయకులను ముందస్తు అరెస్ట్ చేసి భూంపల్లి పోలీస్ స్టేషన్ కి తరలించిన పోలీసులు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు జిడిపల్లి రవి మాట్లాడుతూ ఉద్యమకారులకు ఇలాంటి అరెస్టులు కొత్త కాదని,నాడు తెలంగాణ రాష్ట్ర సాధనకు చేసిన పోరాటం ముందు ఇదెంత మీరు మాకు ఎన్ని అడ్డకులు వేసిన ఇలాంటి అక్రమ అరెస్టులతో ఉద్యమాలని ఆపలేరని పార్టీలు మారిన ఎమ్మెల్యేలను ప్రజా క్షేత్రంలో తిరగకుండా చేస్తామని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో పార్టీ సీనియర్ నాయకులు బోయ శ్రీనివాస్,కాలేరు శ్రీనివాస్,ర్యాకాం శ్రీరాములు,ఉళ్ళెంగల నరేష్,అయితం శ్రీనివాస్,సంద సిద్దిరాములు,బోరం రాజేశ్వర్ దుంపలపల్లి తిరుపతి గౌడ్,కాముని నర్సింలు,ఎల్కాపల్లి స్వామి,జిడిపల్లి కిషన్,జిడిపల్లి శ్రీనివాస్,శ్యామ రవి,చౌదర్పల్లి మహంకాళి,బండరి స్వామి,మెరుపుల స్వామి,శేర్ల చంద్రం,పాతూరి శ్రీనివాస్,కోరం పల్లి జన్నరెడ్డి. రంజిత్.బుచ్చులు. రవి కమ్మరి పార్టీ నాయకులు ఉన్నారు.



# అన్ని రకాల పూసలతో గణపతి అపురూప చిత్రం



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా అన్ని రకాల పూసలను వినియోగించి అత్య అద్భుతంగా గణనాథుని చిత్రాన్ని చిత్రించి శుక్రవారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ప్రత్యేక పూజలు చేశారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్బంగా మాట్లాడుతూ అన్ని విఘ్నాలు తొలగించే విగ్నేశ్వరున్ని 9రోజుల పాటు భక్తులు భక్తి శ్రద్దలతో వేడుకుంటారన్నారు. భక్తితో భగవంతుని చిత్రాలు ఎన్నో చిత్రించానని భగవంతుని ఆశీషులు ఉంటే సాధించనిది ప్రపంచంలో ఏదీ లేదన్నారు.

# టంగుటూరు "గణేష్ ఉత్సవ కమిటీ" ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం!



టంగుటూరు, (శుభోదయం న్యూస్): 27వ వార్షిక గణపతి నవరాత్రోత్సవాల్లో భాగంగా స్థానిక చెల్లెమ్మ తోట లోని 'బ్రహ్మంగారి గుడి గణేష్ ఉత్సవ కమిటీ' ఆధ్వర్యంలో గణపతి ప్రత్యేక పూజా కార్యక్రమాలు శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు గావించారు. తదనంతరం భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది. అదేవిధంగా 14వ తేదీ అనగా శనివారం సాయంత్రం గణపతి స్వామి వారి నగర ఊరేగింపు తదనంతరం నిమజ్జన కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

# మురారిపల్లెలో దారుణం..

## తాగే నీటిలో పురుగుల మందు కలిపి దుశ్చర్యకు పాల్పడ్డ టీడీపీ ఇంచార్జి ఏరీక్షన్ బాబు వర్గీయులు

## పోలీసులకు పిర్యాదు చేసిన దాత పోతిరెడ్డి రమణారెడ్డి



యర్రగొండపాలెం, (శుభోదయం న్యూస్): యర్రగొండపాలెం మండలం మురారిపల్లెలో దారుణం చోటు చేసుకుంది. తాగే నీటిలో పురుగుల మందు కలిపి దుశ్చర్యకు పాల్పడ్డ టీడీపీ ఇంచార్జి ఏరీక్షన్ బాబు వర్గం నాయకులు. యర్రగొండపాలెం మండలం మురారిపల్లెలో టీడీపీ ఇంచార్జి ఏరీక్షన్ బాబు వర్గం నాయకులు మంచినీటి ట్యాంకర్లో పురుగుల మందును కలపడం కలకలం రేపింది. టీడీపీలో వర్గ పోరు నేపథ్యంలో ఈ సంఘటన చోటు చేసుకుందని గ్రామస్థులు చెబుతున్నారు...... పోతిరెడ్డిరమణారెడ్డి తెలిపిన వివరాల మేరకు మురారిపల్లె గ్రామంలో మంచి నీటి సమస్య తీవ్రంగా ఉండటంతో తెదేపా నాయకుడు రమణారెడ్డి కొన్ని రోజుల క్రితం టీడీపీ ఇంచార్జి ఏరీక్షన్ బాబు వద్దకు వెళ్లి గ్రామంలో నీటి సమస్య ఉందని ఒక ట్యాంకర్ పర్మిషన్ ఇవ్వవలసిందిగా కోరారు.ఆయన ఇవ్వడం కుదరదు అని చెప్పడంతో తన సొంత నిధులతో తమ అభిమాన నాయకుల ఫోటోలు వేసుకొని గత నెల రోజుల నుంచి మంచినీటి ట్యాంకర్ ద్వారా రోజుకు పది ట్రిప్పుల నీటిని ఉచితంగా సరఫరా చేస్తుండడాన్ని జీర్ణించుకొని టీడీపీ ఇంచార్జి ఏరీక్షన్ బాబు తనపై తప్పుడు ఆరోపణలను చేస్తూ పోలీసు స్టేషన్ కి పిలిచి ట్యాంకర్ పై ఉన్న ఫోటోలను తొలగించాలని బెదిరించడం జరిగిందని టీడీపీ నాయకుడు రమణా రెడ్డి అన్నారు. నిన్న ఉదయం నీటిని నింపి పక్కన పెట్టిన ట్యాంకర్ పై ఉన్న సీఎం చంద్రబాబు ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ,మంత్రి లోకేష్,మంత్రి గొట్టిపాటి రవి,మంత్రి స్వామి,ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి ఫ్లెక్సీనిటీడీపీలోని ఇంచార్జి ఏరీక్షన్ బాబు తన వర్గానికి చెప్పి ఫ్లెక్సీని చింపి ట్యాంకర్ నీటిలో పురుగుల మందు కలిపేశారని ఉదయం పూట ప్రజలకు తొలడానికి ట్యాంకర్ నుప్పిస్తే రంగు మారి,మందు వాసనతో కూడిన నీరు వస్తుండటంతో స్థానికులు కలవరానికి గురయ్యారని వెంటనే ట్యాంకర్లో నీళ్లను పరిశీలించి పురుగుల మందు కలిపారని నిర్ధరించుకుని ఆ ట్యాంకర్ నీటిని పక్కన పెట్టి ఆ నీటిని ఎవరు పట్టుకొనియకుండా ఉంచామని.తనపై కక్షతో టీడీపీ ఇంచార్జి ఏరీక్షన్ బాబు తన వర్గంతో ఈ దుశ్చర్యకు పూనుకున్నారని దాత రమణా రెడ్డి వాపోయారు. దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన పిర్యాదు ను స్వీకరించలేదని మీడియా ద్వారా సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని కోరారు.

# కూటమి నాయకులు నూరు రోజులు పరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సంబరాలు



సిద్ధవటం, (శుభోదయం న్యూస్) : మండలంలోని తెలుగు తమ్ముళ్లు ఏపీ రాష్ట్ర అభివృద్ధిపై పరుగులు తీస్తున్న చంద్రబాబు నాయకత్వం భారీగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు సిద్ధవటం మండలంలోని భాకరాపేట తెలుగుదేశం పార్టీ నేత చెంచయ్య నాయుడు స్వగృహంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో పార్లమెంటు ఉపాధ్యక్షులు ఉత్త రామచంద్రయ్య కార్యదర్శి నాగమణి రెడ్డి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కమిటీ సభ్యులు మల్లు వెంకట సుబ్బారెడ్డి అసెంబ్లీ అధికార ప్రతినిధి రామ్మోహన్ నాయుడు బీసీ సెల్ కార్యదర్శి రాజశేఖర్ యాదవ్ మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ చింతాల సత్యనారాయణ రెడ్డి జ్యోతి బీసీ నేత బ్రహ్మయ్య గంగానంద రెడ్డి పార్ల శ్రీనివాసులు ఏ ఓబులేష్ బి శివకుమార్ నాయుడు మరికొందరు కూటమి నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా కూటమినేతలు కూటమి పార్టీ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన అన్నారు.

# వరద బాధితులను ఆదుకోవటం అందరి బాధ్యత

## కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహా రెడ్డి



కనిగిరి ఆర్సి ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):వరద బాధితుల సహాయనిధికి కనిగిరికి చెందిన ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టర్ షేక్ ముస్తాక్ 20వేల రూపాయల నగదును కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గారికి అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ మరదబాధితులను ఆదుకోవాల్సిన నైతిక బాధ్యత అందరి పైన ఉందని ఇప్పటికే కనిగిరి ప్రాంత వాసులు వరద బాధితుల కోసం అనేక రకాలుగా సహాయం చేశారని ముస్తాక్ ముందుకు వచ్చి ఇలా నగదు అందజేయటం హర్షి నీయమని ఆయనని అభినందించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ గయాజ్ భాషా, షేక్ షరీఫ్ పాల్గొన్నారు.

# ఎస్ సి వర్గీకరణ తీర్పు పై పునరాలోచించాలి

## జాతీయ ఎస్ సి ఎస్ టీ కమిషన్ చైర్మన్ కిషోర్ మాగ్వనాను, జాతీయ ఎస్ సి ఎస్ టీ కమిషన్ మెంబర్ వడ్డేపల్లి రామచందర్ కలిసిన మాలమహానాడు ఆఫ్ ఇండియా బృందం




రామగుండం, (శుభోదయం న్యూస్) : మాలమహానాడు ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు డా పసుల రాంమూర్తి ఆధ్వర్యంలో ఢిల్లీ లోని ఎస్ సి ఎస్ టీ కమిషన్ చైర్మన్ కిషోర్ మాగ్వనా ను కలిసి ఎస్ సి వర్గీకరణ పై పునరాలోచన చేయాలనీ వినతి పత్రం అందచేయడం జరిగింది జాతీయ ఎస్ సి ఎస్ టీ




కమిషన్ చైర్మన్ కిషోర్ మాగ్వనా సానుకూలంగా స్పందించారు జాతీయ అధ్యక్షులు డా పసుల రాంమూర్తి మాట్లాడుతూ 341 ఆర్టికల్ ను సుప్రీం కోర్టు విస్మరించినది అని తెలిపారు అనంతరం ఢిల్లీ లోని జాతీయ ఎస్ సి ఎస్ టీ కమిషన్ మెంబర్ వడ్డేపల్లి రామచందర్ ను కలిసి ఎస్ సి వర్గీకరణ పై పునరాలోచన చేయాలి అని వినతి పత్రం ఇవ్వడం జరిగింది జాతీయ కమిషన్ మెంబర్ సానుకూలంగా స్పందించారు వినతి పత్రం ఇచ్చిన వారు మాలమహానాడు ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు జూపక సుధీర్ జాతీయ యువజన ప్రధాన కార్యదర్శి మగ్గిడి దీపక్ రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షులు అరె దేవకర్ణ రాష్ట్ర మహిళ కార్యదర్శి గంట బబిత తదితరులు పాల్గొన్నారు.

# పవర్ ప్లాంట్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ రావడంతో....

## సీఎంను కలిసిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్

## త్వరగా ప్లాంట్ నిర్మాణం చేయాలని కోరిన ఎమ్మెల్యే



రామగుండం:13, (శుభోదయం న్యూస్) : పెద్దపల్లి జిల్లా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మూతపడే దశకు చేరుకున్న 62. 5 మెగావట్ల బి- థర్మల్ పవర్ ప్లాంట్ స్థానంలో కొత్త ప్లాంటు ఏర్పాటుకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో స్థానికులలో ఉపాధి ఆశలు మొదలయ్యాయి. ఈ మేరకు రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ నియోజకవర్గ ప్రజల తరఫున సీఎం రేవంత్ రెడ్డి ని హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి కృతజ్ఞతలు తెలియజేశారు.ప్లాంట్ ఏర్పాటు విషయంలో గత కొంతకాలం నుంచి సీఎం రేవంత్ రెడ్డి పై ఒత్తిడి తీసుకురావడంతో గత నెల 31న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో పాటు మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్ పలువురు నేతలు ప్లాంటును సందర్శించారు. పాత ప్లాంటు స్థానంలో 1800 మెగావాట్ల నూతన ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండా ప్లాంట్ ఏర్పాటు విషయంలో సాధ్యాసాధ్యాలపై డైరెక్టర్లు, ఇంజనీర్లు పాల్గొని ప్లాంట్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. దీంతో రానున్న రోజుల్లో కొత్త పవర్ ప్లాంట్ ఏర్పాటుకు ఒక అడుగు పడినట్లు అయింది. దీంతో పవర్ ప్లాంట్ కు సంబంధించి అన్ని రకాల వనరులు స్థలం, నీరు, బొగ్గు, రవాణా తదితరుల సదుపాయాలు ఇక్కడ ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. జెన్ కో ఆధ్వర్యంలో కానీ సింగరేణి సారథ్యంలో గాని పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. వీలైనంత త్వరగా పవర్ ప్లాంట్ ఏర్పాటుకు నిర్మాణానికి శ్రీకారం చుట్టాలని ఎమ్మెల్యే సీఎంను కోరారు. ప్లాంటు ఏర్పాటు వల్ల భవిష్యత్తులో స్థానికంగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు అందుతాయన్నారు. అంతే కాకుండా పారిశ్రామికంగా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయంలో సీఎం సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు.రామగుండం లో ఉన్న సింగరేణి ఇనిస్ట్యూట్ ఆఫ్ మెడికల్ కాలేజీలో అదనపు విభాగాలు ఏర్పాటు చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారికి కలసి కోరిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్.రామగుండంలో ఉన్న సింగరేణి ఇనిస్ట్యూట్ ఆఫ్ మెడికల్ కాలేజీలో అదనపు విభాగాలు ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కలిసి కోరారు. మెడికల్ కాలేజ్ లో మరిన్ని సకల సదుపాయాలతో పాటు నర్సింగ్ కాలేజ్, పారా మెడికల్, ఫిజియోథెరపీ కాలేజ్, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించాలని కోరారు. తద్వారా హెల్త్ యూనివర్సిటీగా ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతంలో ఆరోగ్యకరమైన వాతావరణం ఉంటుందన్నారు. ఇక్కడున్న పారిశ్రామిక కాలుష్యం నేపథ్యంలో తీవ్రమైన ఇబ్బందులు ఉన్నాయని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అధునాతన సౌకర్యాలతో వైద్య సదుపాయం అందిస్తే కార్మిక కర్షక కుటుంబాలు ఆరోగ్యంగా సంతోషంగా ఉంటాయన్నారు. ఈ విషయంలో సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# సిద్ధవటంలో ఘనంగా మీలాదోన్నబి ఆ సరే షరీఫ్ ఉరుసు ఉత్సవాలు



సిద్ధవటం, సెప్టెంబర్ 12, (శుభోదయం న్యూస్): మండల కేంద్రంలోని ఎగువపేట పతుమీయ మసీదు ఆవరణంలో శుక్రవారం రాత్రి పురుష ఉత్సవాలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా సయ్యద్ జవహర్ భాష ఆధ్వర్యంలో పకీరుల మేళ తాళాలతో వైభవంగా గంధం ఊరేగింపు దర్గా చేరుకున్నారు శుక్ర శనివారం జరగనున్న ఇస్లాం మహా ప్రవక్త మహమ్మద్ గారి జన్మ దినాన్ని నీలాధన్ నబి ఈ మహోత్సవాలు తరతరాలుగా సిద్ధవటంలో జరగడం చారిత్రాత్మక ఆనవాయితీ ఆ సరే షరీఫ్ ఉత్సవాలు అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో జరిగాయి తిలకించేందుకు వచ్చిన భక్తులందరికీ అన్న ప్రసాదాలు ఏర్పాటు చేశారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ రాస్తారోకో



రామగుండం, (శుభోదయం న్యూస్): కోరుకంటి చందర్ మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా అధ్యక్షుల అధ్వర్యంలో గోదావరి బ్రిడ్జి పైన బి ఆర్ ఎస్ శ్రేణులు రాస్తా రోకో నిర్విహించారు. కోరుకంటి చందర్ మాట్లాడుతుఅరికపూడి గాంధీ అనుచరులను వెంట వేసుకొని తోటి ఒక శాసనసభ్యుడిపై దాడి చేయడం హేయమైన చర్య. నేను కాంగ్రెస్ లో చేరలేదు ఇంకా బి ఆర్ ఎస్ పార్టీలోనే ఉన్న అన్న అరికపూడి గాంధీ మాటలకు... కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ శాంతియుతంగా రేపు ఉదయం అరికపూడి ఇంటికి వెళ్లి ఇంటిపై బి ఆర్ఎస్ జెండా ఎగురవేసి అతనికి పార్టీ కండువా కప్పి కేసీఆర్ దగ్గరికి తీసుకెళుతా అన్నారు. రాజకీయాల్లో దానికి మీ అభిప్రాయం చెప్పాలి కానీ సమాధానం చెప్పకుండా కౌశిక్ రెడ్డి పై వాడరాని భాష మాట్లాడుతూ ఇంటిపై దాడికి రావడం సిగ్గు చేటు కౌశిక్ రెడ్డి ని పోలీసులతో ఇంటిలోనే నిర్బంధించిన ప్రభుత్వం, అరికపూడి గాంధీని మాత్రం వందలాది అనుచరులతో కౌశిక్ రెడ్డి ఇంటిపైకి వెళ్ళి దాడి చేసేలా



ఉసిగొల్పింది.అరికపూడి గాంధీని,వందలాది అనుచరులను కౌశిక్ రెడ్డి ఇంటి వద్దకు చేరే వరకు ఎందుకు అపలేకపోయారు. అతను ఎలా రాగలిగాడు.ఎవరి కనుసన్నల్లో ఇదంతా నడుస్తుందో ప్రజలందరికీ తెలుసన్నారు.పక్క ప్లాన్ ప్రకరామే ఈ దాడి జరిగింది.దాడి చేయడానికి కాకపోతే ముందుగానే టమాటాలు,గుడ్లు రాళ్లు ఎలా తెచ్చుకుంటారు.శాంతి భద్రతలు కాపాడటంలో ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫెయిల్ అయ్యాడు.ఒక శాసన సభ్యుడిపై జరిగిన దాడికి ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలి.దాడికి పాల్పడిన వారందరిపై కేసులు పెట్టి అరెస్ట్ చేయాలి.తెలంగాణలో ఇదివరకు లేని దాదుల సంస్కృతిని ఆజ్యం పోసి కాంగ్రెస్ తెలంగాణ లో రౌడీ రాజ్యం తేవాలనుకుంటుందాఅరికపూడి గాంధీ కాంగ్రెస్ లో చేరకపోతే ఇంటిపై బి ఆర్ ఎస్ పార్టీ జెండా ఎగురవేయడానికి, మెడలో కండువా వేసుకోవడానికి ఉన్న అడ్డు ఏమిటి ? బి ఆర్ ఎస్ పార్టీలో గెలిచి కాంగ్రెస్ లో చేరిన అరికపూడి గాంధీ, చేరిన మిగతా ఎమ్మెల్యేలు రాజీనామా చేసి మళ్ళీ ఎన్నికలో పోటీ చేయాలి.లేకుంటే రాబోయే రోజుల్లో న్యాయస్థానంలో, ప్రజాకోర్టులో మీకు శిక్ష తప్పదు.అని హెచ్చరించారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ గుండాలు దాడి చేస్తున్నా కూడ చూస్తు నివారించక పోవడం కాంగ్రెస్ అసమర్ధ పాలనకు నిదర్శనం .ఇది ప్రజా పాలన కాదు పోలీస్ గుండా పాలన సాగుతుంది.నిరసనలు కూడ తెలుపకుండా అరెస్ట్ చేసి జైపూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసారు..అరెస్ట్ అయిన వారిలో కోరుకంటి చందర్ తో పాటు పెంట రాజేష్,బొడ్డు రవీందర్,నూతి తిరుపతి,జక్కుల తిరుపతి,కార్పోరేటర్స్ కృష్ణవేణి,గాదం విజయ,గుంపుల లక్ష్మి,సంద్యారెడ్డి, స్వప్న, తిరుమల, లింగాపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్,ప్రశాంత్,శ్రావణ్,బొబ్బిలి సతీష్,లు ఉన్నారు.

## వైభవంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు




రేగొండ, (శుభోదయం న్యూస్) : రేగొండ మండల వ్యాప్తంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ప్రివిల్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన మండపాల్లో వినాయకుడి విగ్రహాలను ప్రతిష్టించి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. గణనాధుని నిత్యం ధూప, దీప



నైవేద్యాలు సమర్పించి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా కొనసాగిస్తున్నారు. భక్తులు లంబోదరునికి ప్రీతిపాత్రమైన ప్రసాదాలు, ఎలుక పండ్లు, లడ్డు, పులిహోర ,గరక, అరటి పండ్లు, పాయసం, సెనగలు, నైవేద్యంగా సమర్పించి కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేశారు. రేగొండ మండల వ్యాప్తంగా వివిధ రూపాల్లోని గణనాథులు ఆకట్టుకుంటున్నాయి. ఫ్రివిల్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిరోజు భక్తి శ్రద్ధలతో భజనలు నైవేద్యాలు దేవునికి సమర్పిస్తారు ఫ్రివిలు యూత్ ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాల నుండి ఈ యొక్క గణనాధుని పెట్టుకొని తొమ్మిది రోజులు భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తూ పూజిస్తారు అలాగే ఈ గణనాధుని యొక్క దగ్గర లడ్డు ఇప్పటివరకు పిల్లలు కానీ దంపతులకు ఈ యొక్క లడ్డు ఇచ్చిన మరొక సంవత్సరం వరకు తప్పకుండా సంతాన భాగ్యం కలుగుతుంది ఇదే ఇక్కడి ప్రఖ్యాత ఇక్కడ లడ్డు సంతానం కాని వారికి ఫ్రీగా లడ్డు ఇచ్చి వారి యొక్క కోరిక తీరిన తర్వాత ఆ యొక్క యూత్ కి వినాయకుని విగ్రహం కొనియడం జరుగుతుంది యూత్ అధ్యక్షులు బత్తుల ఆనంద్ మాట్లాడుతూ ఇక్కడ మేము మా యొక్క యూత్ సభ్యులు గత 30 సంవత్సరాల నుండి వినాయకుని పెట్టి భక్తిశ్రద్ధలతో పూజిస్తాం ఇక్కడి లడ్డు ఇచ్చిన ఎవరికి సంతాన భాగ్యం కలగకుండా పోలేదు కాబట్టి మేము ఇప్పటికీ ఆ యొక్క లడ్డును ఎవరికి వేలం కానీ లక్కీ డ్రా కానీ పెట్టలేదు ఇక్కడ మొక్కుకొని లడ్డు తీసుకున్న ప్రతి ఒక్కరికి సంతానం కలుగును మంచి జరుగును ఈ కార్యక్రమంలో మాచర్ల సిద్ధూ, మంతెన మహేష్, మంతెన తిరుపతి, మార్త రాజు, కందుకూరి కృష్ణ, మాచర్ల వేణు, మంతెన సతీష్, సామల సాంబయ్య, మంతెన మధుకర్, మంతెన గౌరిక్, మంతెన సురేష్, వెంగళ కిరణ్, మార్త కుషులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదల పీడితుల ఉద్యమాలకు వేగుచుక్క'ఏచూరి'



రెంటచింతల, (శుభోదయం న్యూస్): పేదల పీడితుల ఉద్యమాలకు వేగుచుక్కయైన సిపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సీతారాం ఏచూరి మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సీపీఎం మండల కార్యదర్శి తిక్కా నాగేశ్వరరావు అన్నారు. వామపక్ష యోధుడు సీతారాం ఏచూరి మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ శుక్రవారం స్థానిక సీపీఎం జెండా వద్ద ఆయన చిత్రపటానికి పలువురు కమ్యూనిస్టు నాయకులు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి యువజన శ్రామిక మహిళ పీడిత ప్రజల పక్షాన నిలబడి, నిర్బంధాలను లెక్కచేయకుండా నమ్మిన సిద్ధాంతాల కోసం అవిశ్రాంతంగా పోరాడిన వ్యక్తి ఏచూరి అని కొనియాడారు. జీవితాంతం వామపక్ష భావాలతో గడిపి, మంచి నాయకత్వ లక్షణాలతో స్వశక్తితో జాతీయ స్థాయికి ఎదిగిన ఏచూరి సీపీఎం పార్టీకి ఎనలేని సేవలు అందించారన్నారు. సిపిఎం, వామపక్ష పార్టీలకు, భారత రాజకీయాలకు మార్గదర్శకంగా వ్యవహరించిన ఏచూరి ఆశయ సాధనకు అందరం కృషి చేయడమే ఘన నివాళిగా పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ కమ్యూనిస్టు నేత బుట్టి మరియదాస్, మహంకాళి ప్రకాశరావు, తొడిచెర్ల ఎలిషా, ఉల్లిందల పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధవటం కోట అభివృద్ధిపై వరాలజల్లు ప్రకటిస్తారా

### ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు మండల వాసులు వినతి




సిద్ధవటం, సెప్టెంబర్13, (శుభోదయం న్యూస్): పవిత్రమైన పెన్నా నది ఒడ్డున కొన్ని యుగాల సంవత్సరాల మధ్యలో సిద్ధవటం కోట రూపు దిద్దుకుంది సుమారు37 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటైన ఈ కోటను18 రాజ వంశీయులు పాలించారు మౌర్యుల నుంచి తూర్పు ఇండియా వర్తక సంఘం వరకు ఈ కోటను పాలించారు 1543 నుండి 1579 వరకు సాగిన పాలనను స్వర్ణ యుగంగా పరిగణిస్తారు 1605 వరకు ఉన్న మట్టి కోట కాస్త రాతి కట్టకంగా మారింది 1792 సంవత్సరంలో టిప్పు సుల్తాన్ చేతి నుంచి నైజాం నవాబు పాలన లోకి వారి నుంచి 1880 లో తూర్పు ఇండియా వర్తక సంఘం ఆధీనంలోకి ఈ కోట చేరింది బ్రిటిష్ పరిపాలన 1808 నుండి1812 వరకు ఇది తొలి జిల్లా కేంద్రంగా ఉండేది మరియు పరిపాలన కేంద్రముగా బాసిల్లింది ఇక్కడ మధ్యయుగం నాటి కోట ఒకటి ఉండేది దక్షిణభాగం వైపు పెన్నా నది మూడు వైపులా లోతైన అగర్తిలో శత్రువులు ప్రవేశించే అందుకు వీలు లేకుండా కానీ రీతిలో ఈ కోట నిర్మించబడినది మట్టి రాజులు ఈ కోటను పాలించే నాటికి అది మట్టి కోట శ్రీకృష్ణదేవరాయలు అల్లుడు వరదరాజు మొదట ఈ కోటను పాలించారు



అంతకుముందు ఈ కోట ఉదయగిరి రాజ్యంలో ఉండేది రెండవ వెంకటపతి రాయలు మట్టి ఎల్లమ్మ రాజు యుద్ధాల్లో బాగా సహకరించారు అందుకు గుర్తుగా ఎల్లమ్మ రాజుకు అమర నాయకరంగా సిద్ధవటాన్ని ఇచ్చారు మరి కొన్ని ప్రాంతాలను సిద్ధవటానికి చేర్చారు మట్టి అనంతరాజు మట్టి కోటను శత్రు దుర్దేష్టమైన రాతి కోటగా నిర్మించారు ఈయన తన తండ్రి పేరు ఎల్లం రాజు చెరువును అనంతరాజు చెరువును తవ్వించాడు అనంతరాజు కకల్ స్తి విజయము అనే కావ్యాన్ని రచించాడు ఈయన ఆ స్థానంలో సామ్రాజ్యాన్ని పరి సాధించాడు ఈయన పరిపాలన కాలంలో ఈ ప్రాంతాన్ని సంబేట గురువరాజు అనే సామంతుడు పరిపాలించేవాడు సంబేట గురువు రాజు శిక్షలు విధించేవాడు ప్రజల వద్ద డబ్బు స్వీకరించేటప్పుడు సొమ్ము ఇవ్వని వారి స్త్రీల సంఖ్యల బట్టి అసభ్యకరంగా వారి మీదకు చిరతలు పంపించేవాడు కూచిపూడి భాగవతులు ఈ గ్రామానికి వచ్చి ప్రదర్శనలు చేస్తున్నప్పుడు గురవరాజు ఘోర కృత్యాలను చూసి తట్టుకోలేక విద్యానగరం( విజయనగరం) వెళ్లిపోయారు వీర నరసింహారాయల సమక్షంలో కూచిపూడి భాగవతుల ప్రదర్శన ఇచ్చేటప్పుడు అవకాశం వినియోగించుకొని గురవ రాజు ఆయన ధనం సంపాదించే ప్రయత్నాలు చెయ్యడం యువతి వేషం వేసుకున్న నటుల పైకి చిరుతలను పంపించి ప్రదర్శించేవాడు ఈ అసాధారణ ప్రదర్శన చూసి ఇది ఎలా ఎందుకు ఉందని మంత్రులను అందరూ గురువు రాజు చేస్తున్న కార్యకలాలపై గురించి వివరించారు దీనిపై అగ్రహ దుగ్రాలైన రాయులు ప్రతిరోజు ఉదయాన్నే గురవరాజు పైకి తన సైన్యాన్ని పంపి బందీని చేసితీసుకొచ్చి మరణం శిక్ష విధించి వధించారు1807 నుండి1812 వరకు సిద్ధవటం జిల్లా కేంద్రంగా ఉండేది అయితే పెన్నా నది ఉత్పతంగా ప్రవహించే సమయంలో బయటి ప్రపంచాన్ని సంబంధం లేకుండా ఉండడంతో సిద్ధవటం జిల్లా కడపకు తరలించారు 1956 సిద్దోటం కోట పురావస్తు శాఖలో మారింది సిద్ధవటం మండలంలో పెన్నా నది పరివాహ ప్రాంత పల్లె ప్రాంతాల్లో శ్రీశైల దక్షిణ ముఖద్వారం కాంచిన సిద్ధవటం మండలంలో ఎన్నో పుణ్యక్షేత్రాలు ఆహ్లాదమైన ప్రదేశాలు ఇవన్నీ కూడా ఉండడం మండల ప్రజలకు శాపంగా మారిన సిద్ధవటం అభివృద్ధి అయితే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి సిద్ధవటం కోట అభివృద్ధిపై తీసుకెళ్తారని మండల ప్రజలు విశ్వాసంతో ఉన్నారు జనసేన నాయకత్వం మండలంపై ప్రత్యేక శ్రద్ధ వహించి కోట అభివృద్ధికి సహకరిస్తారని కోరుకుందాం.

## వరద బాధితులకు అండగా సిద్ధవటం మండల టిడిపి నేతలు

### ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు 4, 43, 000 చెక్కు అందజేత



సిద్దవటం, సెప్టెంబర్13, (శుభోదయం న్యూస్): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సిద్ధవటం మండల తెలుగుదేశం పార్టీ తరఫున శుక్రవారం వరద బాధితులకు 4,43000 వేల రూపాయల చెక్కు అందించడం జరిగిందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద బీభత్సంలో నష్టపోయిన ప్రతి కుటుంబానికి మా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కష్టపడుతూ వారికి న్యాయం చేసే విధంగా అన్ని విధాలుగా సహకరిస్తున్నారని అందులో భాగంగా సిద్దవటం మండల తెలుగుదేశం పార్టీ తరఫున మన వంతు సహాయ కార్యక్రమం చేశామని వైకాపా నేతలు నీతులు శ్రీరంగనీతులు చెప్పకుండా వారికి ఆదుకోవాలని ఏది పడితే అది రాజకీయం చేయడం సబబు కాదని వారికి పార్టీలకు అతీతంగా ఆదుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మండల ప్రెసిడెంట్ నరసింహారెడ్డి మాజీ మండల కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి యువనేత రాఘవేంద్ర నిత్య పూజ స్వామి మాజీ చైర్మన్ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు నిర్వీర్యానికే చట్ట సవరణలు

### తుమ్మకోట ముస్లిం జమాత్



రెంటచింతల, (శుభోదయం న్యూస్): వక్ఫ్ బోర్డును నిర్వీర్యం చేయాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం చట్ట సవరణకు ప్రతిపాదించి లోకసభలో బిల్లు ప్రవేశపెట్టిందని తుమ్మకోట ఆలంగీర్ మసీద్ ముస్లిం జమాత్ పెద్దలు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ చట్ట సవరణను వ్యతిరేకిస్తూ శుక్రవారం తుమ్మకోటలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. వక్ఫ్ బోర్డుకు అన్యాయం చేయడానికే కేంద్రం సవరణ బిల్లును తీసుకు వస్తున్నదని, అందుకు జాయింట్ పార్లమెంటరీ కమిటీని నియమించిందన్నారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుతో ముస్లింలకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లిం మైనార్టీలపై దాడులు కొనసాగుతున్నాయన్నారు. అందులో భాగంగానే 1995 వక్ఫ్ యాక్ట్ లో 40 సవరణలను కేంద్రం ప్రతిపాదించిందని, సవరణలు దుర్మార్గమైనవని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 9.4 లక్షల ఎకరాలు భూములు కలిగిన మూడవ అతిపెద్ద సంస్థగా వక్ఫ్ బోర్డు ఉందన్నారు. ముస్లిం మైనార్టీల ఆర్థిక, విద్య, ఉపాధి, సామాజిక అభివృద్ధి, భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ధార్మిక కార్యక్రమాల కోసం దూరదృష్టితో పూర్వీకులు తమ ఆస్తులను వక్ఫ్ చేశారన్నారు. ఆ భూములను రక్షించి మైనారిటీలను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలనే వక్ఫ్ ఉద్దేశాన్ని నిర్వర్తించడంలో ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదన్నారు. వక్ఫ్ చట్ట సవరణ బిల్లు ముస్లిం మైనార్టీలకు వక్ఫ్ ఆస్తులపై ఎలాంటి హక్కు లేకుండా చేస్తుందన్నారు. దర్గాలు,మసీదులు, పీర్ల సావడి తదితర వాటిపై వారసులకు, నిర్వహణ కమిటీలకు ఎలాంటి హక్కు లేకుండా వారి ఆస్తులను లాగేసుకోవటానికి చేస్తున్న చట్టం తప్ప మరొకటి కాదన్నారు. చట్టాల మార్పు పేరుతో కబ్జాలతో ముస్లింల అభివృద్ధికై వక్ఫ్ చేయబడ్డ ఆస్తులు, భూములు కనుమరుగయ్యే ప్రమాదం ఉంచి ఉందన్నారు. ముస్లింల హక్కును హరించే వక్ఫ్ లా- 1995 సవరణ బిల్లును అన్ని రాజకీయ పక్షాలు వ్యతిరేకించాలని వారు కోరారు. సమావేశంలో పఠాన్ జాన్ మీరా, మౌలానా ఖాసిం, పఠాన్ సిలార్ ఖాన్, నబిషా, షేక్ జాన్, షేక్ సత్తార్, సుభాని, షేక్ యాసిన్, రుసుందర్ జాన్ తదితర ముస్లిం నేతలు పాల్గొన్నారు.

## పల్నాడు ప్రాంతంలో జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన



కారంపూడి మండలం, (శుభోదయం న్యూస్) : శుక్రవారం ఉదయం పల్నాడు జిల్లా కరెక్ట్ శ్రీ పి. అరుణ్ బాబు కారంపూడి మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన తొలిత కారంపూడి లోని బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లో తనిఖీ అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. స్కూలులో 605 మందికి విద్యార్థులకు గాను 412 మంది హాజరుగా 291 మంది మధ్యాహ్న భోజనాన్ని వినియోగించుకోవడం గుర్తించిన జిల్లా కలెక్టర్ సంబంధిత ప్రధానోపాధ్యాయులతో మాట్లాడుతూ పిల్లలు తల్లిదండ్రులను కలిసి పిల్లలు ఎందుకు రావట్లేదు వివరాలు అడిగి తెలుసుకుని స్కూల్ కి వచ్చే విధంగా



చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రధానోపాధ్యాయునిపై వచ్చిన ఆరోపణలపై వెంటనే తగు ఇన్స్పెక్షన్ నిర్వహించి నివేదిక సమర్పించాలని గ్రబు నాయక్ ను ఆదేశించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ అందిస్తున్న సేవలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇన్ పేషెంట్లు అవుట్ పేషెంట్లు వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని రేపు సాయంత్రం కల్లా అందరు వివరాలు నమోదు చేసి నివేదిక సమర్పించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్యను పెంపొందించాలని సంబంధిత మెడికల్ ఆఫీసర్ కు సూచించారు. అనంతరం కారంపూడి మండల రెవెన్యూ అధికారి కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ డి వో గ్రబు నాయక్, మండల రెవెన్యూ అధికారి ప్రసాద్ మండల పరిషత్ అధికారి శ్రీనివాస్ రెడ్డి వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## బొట్ల గూడూరు

### ఉన్నత పాఠశాలలో జరిగిన పోషకాహార మాసోత్సవాలు




ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం బొట్ల గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ సూపర్వైజర్ గౌళ్ళ పద్మజ అధ్యక్షతన పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్న,



వయసును బట్టి బరువు, ఎత్తు పెరగాలన్న సమతుల ఆహారం తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చే గుడ్లు, చికీలు, రాగిజావ తో పాటు పండ్లు కూరగాయలు చిరుధాన్యాలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లల్లో ఎక్కువమందికి రక్తహీనత కు గురవుతున్నారని అలాంటివారు పౌష్టికాహారం కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు, క్యాల్షియం, ఫైబర్, ఐరన్, పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్లు, పీచుపదార్థాలు ఉండే పదార్థాలు వాడాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఎం రామారావు, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,పాఠశాల విద్యార్థులు, గర్భిణీలు బాలింతలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# టీడీపీ నేతలకు పోతుల పరామర్శ

## కంద్రా మాల్యాద్రి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు పరామర్శ



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్): కందుకూరు పట్టణం తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు కంద్రా మాల్యాద్రి తండ్రి కంద్రా సోమ్మయ్య నిన్న సాయంత్రం మరణించగా విషయం తెలుసుకున్న కందుకూరు మాజీ శాసనసభ్యులు పోతుల రామారావు చుట్టుగుంట గ్రామంలోని వారి నివాసంలో వాళ్ళ కుటుంబ సభ్యులుకు సానుభూతి తెలియజేసారు. పోతుల వెంట దివి మాధవరావు, కంద్రా హరిబాబు, బెజవాడ ప్రసాద్ కంద్రా మాలకొండయ్య, నల్లూరి వీర రాఘవలు, కంద్రా యువరత్న చౌదరి తదితరులు ఉన్నారు. చల్లా శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పోతులరామారావు పరామర్శ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఒంగోలు డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు తల్లి చల్లా లక్ష్మమ్మ నిన్న మరణించగా విషయం తెలుసుకున్న కందుకూరు మాజీ శాసనసభ్యులు పోతుల రామారావు ఓగురు గ్రామంలోని వారి నివాసంలో వాళ్ళ కుటుంబ సభ్యులుకు సానుభూతి తెలియజేసారు. వారితో పాటు మంగపాటి మోహన్, చల్లా మాధవరావు,బెజవాడ ప్రసాద్, మద్రిపూడి కొండలరావు, కంద్రా యువరత్న చౌదరి తదితరులు ఉన్నారు.



# 87వ వార్డ్ లో ఎప్పటినుంచో పేరుకుపోయిన చెత్తను తరలింపు

## కణితి ప్రాథమిక పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు చేయుటకు కృషి : రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్





విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్ ):గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధిలో ఎప్పటినుంచో పేరుకుపోయిన చెత్తను రాష్ట్ర కార్యదర్శి వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాధం (జగన్) ఆధ్వర్యంలో తరలించడం జరిగింది.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కణితి జిల్లా ప్రాథమిక పాఠశాల, దుగ్గాపువానిపాలెం పాఠశాల లో ఎప్పటినుంచో పేరుకుపోయిన చెత్తను జీవీఎంసీ జెసిబితో తరలించడం జరిగింది. అనంతరం జిల్లా ప్రాథమిక పాఠశాలలో నాడు నేడు నిధులతో నిర్మాణాని చేపట్టిన భవనని సందర్శించడం జరిగింది. నిధులు మంజూరు కాక నిలిచిపోయిన భవనాన్ని త్వరలోనే రాష్ట్ర అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు శ్రీ గౌరవనీయులు పల్లా శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లి నిర్మాణం పూర్తయ్యేలాగా కృషి చేస్తానని ఉపాధ్యాయుల కోరు మేరకు ఆ భవనంలో గ్రంథాలయం ఏర్పాటు చేయుట కొరకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు రాజన్ రాజు, అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, సీనియర్ నాయకులు శిరసపల్లి బాబురావు, కణితి ఈశ్వరరావు, స్కూల్ యాజమాన్యం మన్నాజీ. పిటి సార్, ప్రాథమిక పాఠశాలలో ఇంగ్లీష్ బోధకులు షర్మిల, డెలిఫినా, స్వరూప, నర్సింగ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# కస్తూర్బాలో ఎలుకల కలకలం

## స్పందించి పరిశీలించిన ఆర్డీఓ



రెంటచింతల, (శుభోదయం న్యూస్): మండలంలోని మిట్టగుడిపాడు గ్రామ సమీపాన ఉన్న కస్తూర్బా విద్యాలయంలోని బాలికల కష్టాలను శుక్రవారం ఆర్డీఓ రమాకాంత్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కస్తూర్బాలో గత నెలలుగా ఎలుకలు విద్యార్థినులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. రాత్రి, పగలు తేడా లేకుండా గదుల్లోకి వచ్చి విద్యార్థులను కొరుకుతున్నాయి. ఇప్పటికే విద్యనభ్యసిస్తున్న 9 ,10 తరగతులకు చెందిన 14 మంది బాలికలపై ఎలుకలు దాడి చేసి గాయపరిచాయి. విద్యార్థులను ఎలుకల కరిచిన ఘటనపై తల్లిదండ్రులు ఆందోళన చెందారు. గదుల్లో చెత్తాచెదారం ఉండడంతోనే ఎలుకలు సంచరిస్తున్నాయని విద్యార్థినులు తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో సమాచారం అందుకున్న ఆర్డీఓ రమాకాంత్ రెడ్డి శుక్రవారం ఉదయం కస్తూర్బా విద్యాలయానికి వెళ్లి తనిఖీ చేశారు. విద్యాలయంలో అపరిశుభ్రతపై, ఎలుకల సంచారంతో విద్యార్థినుల గాయాలను పరిశీలించి ప్రిన్సిపల్ రాజకుమారి పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాలయంలో నీటి నిల్వలు ఉండటంపై ఆగ్రహించిన ఆర్డీఓ నీటి నిల్వలతో దోమలు వ్యాప్తి చెంది విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రభావం చూపదా అంటూ నిలదీశారు. పాఠశాల నిర్వహణ తీరు ఏమాత్రం బాగోలేదని హెచ్చరించారు. ఉన్నతాధికారులకు నివేదిక పంపి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పరిశీలనలో ఆర్డీఓ వెంట తహసీల్దార్ కరుణ్ కుమార్, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు కృష్ణారెడ్డి, డీఎంహెచ్వో పద్మ, ఆర్ఐ కాంతారావు, వీఆర్వో వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

# 48వ డివిజన్ మారుతి మిత్రమండలి మారుతి నగర్ లో కుంకుమ పూజ కార్యక్రమం







గోదావరిఖని టౌన్, సెప్టెంబర్13, (శుభోదయం న్యూస్) : రామగుండం కార్పొరేషన్ 48వ డివిజన్ మారుతి నగర్ మారుతీ మిత్ర మండలి గణేష్ మండపం వద్ద శుక్రవారం రోజున కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ గణేశుని కుంకుమ పూజ కార్యక్రమం విజయవంతం చేయడం జరిగినది కుంకుమ పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు బహుమతులు ఇవ్వడం కూడా జరిగినది ఇట్టి కార్యక్రమంలో గౌరవ కార్పొరేటర్ పొన్నం విద్య లక్ష్మణ్ గౌడ్, పాల్గొనడం జరిగినది.

# సింగరేణిలో నిర్బంధంగా కొనసాగిస్తున్న మెడికల్ టెస్టులను వెంటనే నిలిపివేయాలి

## జిఎం లలిత్ కుమార్ కి వినతిపత్రం సమర్పించిన కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ



.గోదావరిఖని టౌన్, సెప్టెంబర్13, (శుభోదయం న్యూస్): సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రామగుండం 1 లోని జి ఎం కార్యాలయంలో జి ఎం లలిత్ కుమార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఆర్ జి వన్ లో కొనసాగిస్తున్న మెడికల్ టెస్ట విధానాన్ని రద్దు చేయాలని, సింగరేణి కాంట్రాక్టు కార్మిక కుటుంబాలకు సింగరేణి ఆసుపత్రుల్లో వైద్య సదుపాయం కల్పించాలని కోరడం జరిగింది ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నేతలు కడారి సునీల్, తోకల రమేష్, మద్దెల శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్న మహిళా కార్మికులను మెడికల్ టెస్టుల పేరుతో సింగరేణి యాజమాన్యం వేధింపులకు చేస్తున్నది. మహిళా కార్మికులు చెప్పుకోలేని విధంగా సింగరేణి హాస్పిటల్ లో సింగరేణి యాజమాన్యం నిర్బంధంగా మెడికల్ టెస్టను కొనసాగిస్తున్నది. మహిళా కార్మికులను భయభ్రాంతులకు గురి చేసే విధంగా వేధింపులకు గురి చేసే విధంగా అత్యంత పాశవికంగా గర్భకోశ వ్యాధులకు సంబంధించి సైతం టెస్టులు చేస్తూ మహిళా కార్మికులను అవమానపరిచే విధంగా, భయభ్రాంతులకు గురి చేసే విధంగా టెస్టులను కొనసాగిస్తుంది. ఈ విధానాలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. సింగల్ హ్యాండ్ సంస్థలో కొనసాగిస్తున్న ఈ నిర్బంధ టెస్టుల విధానాన్ని తక్షణమే నిలిపివేయాలని గౌరవ చైర్మన్ శ్రీ బలరాం గారికి విజ్ఞప్తి చేస్తున్నాం. వేతనాల పెంచాలని అనేక సంవత్సరాలుగా చేస్తున్న పోరాటాన్ని లెక్కచేయకుండా వేతనాలు పెంచకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సింగరేణి యాజమాన్యం మెడికల్ టెస్ట్ లలో మాత్రం పోటీపడుతూ కార్మికులను వేధింపులకు గురి చేస్తున్నది. హౌస్ కీపింగ్ పని వాళ్లకు మెడికల్ టెస్టతో పనిలేదు. కేవలం అండర్ గ్రౌండ్ మైన్స్ లలో దిగేవారికి ఇలాంటి టెస్టుల అవసరం ఉంటుంది. కానీ చాలీచాలని జీతాలతో, ఎంతో అవస్థలకు ఓర్చుకొని తమ కుటుంబాలను నెట్టుకు వస్తున్న మహిళా కాంట్రాక్టు కార్మికులను ఈ విధంగా వింత వింత టెస్టులతో వారిని ఇబ్బంది పెడుతూ మానసిక వేదనకు గురిచేస్తుంది. వెంటనే ఇటువంటి టెస్టుల విధానాన్ని రద్దు చేయాలని చాతనైతే వేతనాలు పెంచే విధంగా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

# సిబిఐటి మరియు బ్లూమిన్ మధ్య పరస్పర అవగాహన ఒప్పందం



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మరియు హైదరాబాద్‌కు చెందిన బ్లూమిన్ సాఫ్ట్‌వేర్ మరియు ట్రైనింగ్ కన్సల్టెన్సీ , సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, ఐ టి సేవలు మరియు ప్రొఫెషనల్ ట్రైనింగ్ సొల్యూషన్స్‌లో ప్రత్యేకత కలిగిన డైనమిక్ సంస్థతో అవగాహన ఒప్పందం పై సంతకం చేశారు. ఈ భాగస్వామ్యం సిబిఐటి విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌ల కోసం విలువైన అవకాశాలను అందిస్తుంది, ఇది వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించడంలో అనుభవాన్ని పొందేందుకు మరియు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు మరియు పరిశ్రమ పద్ధతులతో నవీకరించబడటానికి వీలు కల్పిస్తుంది. పరిశ్రమ-సంబంధిత నైపుణ్యాలను పెంపొందించడంలో సహాయపడటానికి బ్లూ మిన్ విద్యార్థులు మరియు అధ్యాపకులు ఇద్దరికీ నైపుణ్యాల శిక్షణ వర్క్‌షాప్‌లు మరియు సెమినార్‌లను నిర్వహిస్తుంది. అదనంగా, స్టార్టప్‌లను ప్రారంభించేందుకు ఆసక్తి ఉన్న విద్యార్థులు మరియు అధ్యాపకుల కోసం బ్లూమిన్ వ్యవస్థాపకత మద్దతు కార్యక్రమాలను అందిస్తుంది. ఈ ఒప్పందంపై సీబీఐటీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి.వి.నరసింహులు, బ్లూమిన్‌కు చెందిన శ్రీ ఎం. వెంకటరావు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంనికి ప్రొఫెసర్ ఉమాకాంత్ చౌదరి, ఇంచార్జి - హెడ్ ఐటి డిపార్ట్‌మెంట్ డా. ఎం. వేణు గోపాలాచారి, డాక్టర్ టి. సత్య నారాయణ మూర్తి, శ్రీ కె. గంగాధర్ రావు, డాక్టర్ కె. సుగమ్య, శ్రీమతి కె. స్వాతి, మరియు డాక్టర్ జి ఎన్ ఆర్ ప్రసాద్ హాజరురైరు.

# శ్రీరామ యూత్ ఆధ్వర్యంలో గణనాథునికి ప్రత్యేక పూజలు



టేక్మాల్, (శుభోదయం న్యూస్):టేక్మాల్ మండలం దన్నారం గ్రామంలో శ్రీరామ యూత్ ఆధ్వర్యంలో గణనాథుని కీ ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికత,భక్తి భావం అలవర్చుకోవాలని టేక్మాల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి బచారం సిద్దు అన్నారు. శుక్రవారం రోజు దన్నారం గ్రామంలో స్థానిక శ్రీ రామ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద యూత్ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. గణపతి హెూమం,స్వామివారికి పుష్పార్చన కార్యక్రమం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బాచారం సిద్దు, పూజారి ఆంజనేయ స్వామి,దన్నారం మాజీ సర్పంచ్ గౌతమ్, సీనియర్ నాయకులు యాద గౌడ్,యువ నాయకులు లక్ష్మణ్, వివిధ గ్రామాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్,సాయ గౌడ్, శ్రీకాంత్,శ్రీకాంత్, అనిల్ గౌడ్ శ్రీ రామ యూత్ సభ్యులు లాడే అనంతయ్య, లాడే రాములు, బాచారం అశోక్, చాకలి రాములు, కర్రె దత్తు, లాడ వెంకటేశం,పెంట ప్రసాద్, మన్నె మహేష్,గ్రామ పెద్దలు,ఆడపడుచులు భక్తులు బారి సంఖ్యలో పాల్గొన్నారు.

# కామ్రేడ్ సీతారాం ఏచూరి కి నివాళులు!



టంగుటూరు, (శుభోదయం న్యూస్): సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి అకస్మిక మరణం పార్టీకి తీరనిలోటని సిపిఎం నాయకులు టి రాము అన్నారు. శుక్రవారం టంగుటూరులో జరిగిన సంతాప సభలో పలు పార్టీలకు సంబంధించిన నాయకులు పాల్గొని ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి అలుపెరగని పోరాటం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వి మోజెస్ సిపిఐ నాయకులు టీ ప్రభాకర్ టిడిపి నాయకులు ఎంకే బెగ్ కాంగ్రెస్ నాయకులు బి సతీష్ యానాది పాపారావు వెంకట్రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుపై వరద బాధితుల ప్రశంసలు



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్): విజయవాడ రూరల్ మండలం జక్కంపూడి కాలనీలో గత ఐదు రోజులుగా వరద సహాయక చర్యల్లో పాల్గొంటున్న కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు... అక్కడ సాధారణ పరిస్థితులు ఏర్పడేంతవరకు రాత్రింబవళ్లు శ్రమించిన తీరు పట్ల వరద బాధితుల నుంచి ప్రశంసలు అందుకున్నారు. ముఖ్యంగా ప్రతి బాధితుడికి నిత్యవసర వస్తువులు అందేలా చూడడం, ఇళ్లల్లో బురద క్లీనింగ్, రోడ్లు కాలువలపై శానిటేషన్ కార్యక్రమాలను ఎమ్మెల్యే నాగేశ్వరరావు దగ్గరుండి పర్యవేక్షించారు. మురికినీరు, బురద పూర్తిగా తొలగిపోయేంతవరకు అక్కడే ఉండి, బాధితులకు అన్ని విధాలా తోడుగా నిలబడ్డారు. ప్రధానంగా అక్కడ ఉన్న పరిస్థితుల దృష్ట్యా, ప్రజలు రోగాల బారిన పడకుండా ప్రతి ఇంటికి మందులతో కూడిన కిట్లు, సురక్షిత త్రాగునీరు అందించేలా చర్యలు తీసుకున్నారు. ప్రతి ఇంటికి జరిగిన నష్టాన్ని అంచనా వేస్తున్న అధికారులతో కలిసి, క్షేత్రస్థాయిలో తిరుగుతూ బాధితులకు న్యాయం జరిగేలా చొరవ తీసుకున్నారు. అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, వాలంటీర్లను సమన్వయం చేసుకుంటూ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తనకు అప్పగించిన పనులను సమర్థవంతంగా పనిచేసి ప్రభుత్వ పెద్దల నుంచి ప్రశంసలు పొందారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తదితరులు బాగా పనిచేశారు అంటూ నాగేశ్వరరావును మెచ్చుకున్నారు.



# క్రైమ్ అదనపు ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన పి. శ్రీనివాసరావు

## జిల్లా ఎస్పీ శ్రీ కె.వి. మహేశ్వర రెడ్డి ఐపీఎస్ వారిని మర్యాద పూర్వకంగా కలిసిన అదనపు ఎస్పి



శ్రీకాకుళం :స్టేట్ బ్యూరో (శుభోదయం న్యూస్):జిల్లా క్రైమ్ ఆదనపు ఎస్పీగా పి శ్రీనివాసరావు శుక్రవారం ఉదయం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన ఛాంబర్ లో బాధ్యతలు చేపట్టారు.అనంతరం అదనపు ఎస్పీ శ్రీనివాసరావు ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ కె.వి మహశ్వర రెడ్డి వారిను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛని అందజేశారు.ఈయన ప్రస్తుతం కాశీబుగ్గ సబ్ డివిజన్ డిఎస్పీ గా బాధ్యతలు నిర్వహిస్తూ పదోన్నతి పై (క్రైమ్) అదనపు ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు.

# తహసీల్దార్ కార్యాలయంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి,యమ్ యల్ ఏ

## చిత్రపటాలు బహుకరించిన టీడీపీ నాయకులు...

తనకల్లు, (శుభోదయం న్యూస్):తనకల్లు మండల పరిధిలోని స్థానిక తహసీల్దార్ కార్యక్రమంకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,కదిరి నియోజకవర్గ శాసన సభ్యులు కందికుంట వెంకటప్రసాద్ చిత్ర పాటాలను టీడీపీ నాయకులు తహసీల్దార్ సువర్ణ శోభమ్మా కు అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ మండల నాయకులు మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో దేశ నాయకులతో పాటు, ముఖ్య మంత్రి, ఉప ముఖ్యమంత్రి, యం యల్ ఏ ఫొటోలు పెట్టనా ఉద్దేశంతో ఈ రోజు తహసీల్దార్ కార్యక్రమం లో మన నాయకులు ఫొటోలు ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రెడ్డిశేఖర్ రెడ్డి,టీడీపీ మండల తెలుగుయువత అధ్యక్షుడు కావడి ప్రవీణ్ కుమార్,వార్డు మెంబర్స్ తీరుపల్లి దాము, సీనియర్ నాయకులు చామంచి వెంకటరమణ, మిట్రీ కిష్టప్ప, బడా అమర్నాథ్రెడ్డి, అమరణాథరెడ్డి యువనాయకులు మురళి సుంకర, పులకంటి నరసింహులు,తదితరులు పాల్గొన్నారు.

# బోరు బావులలో నీటిమట్టాలను కొలిచిన జన జాగృతి సంస్థ



తనకల్లు, (శుభోదయం న్యూస్): తనకల్లు మండలం మల్లిరెడ్డి పల్లి పంచాయతీ ఎర్రబల్లి లో జన జాగృతి సంస్థ రాయలసీమ వాటర్ ప్రాజెక్ట్ సందర్భంగా శుక్రవారం ఎర్రబల్లి గ్రామంలో బోర్లు బోర్ బావులు లను జన జాగృతి ఆధ్వర్యంలో సిఆర్పిలు. బోర్లు లోని నీటిమట్టాలను ఇన్ని అడుగులలో ఉన్నాయి అని నీటిమట్టం కొలిచే యంత్రం ద్వారా చూడటం జరిగింది అదేవిధంగా జన జాగృతి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో ఎన్ని బోర్లు ఉన్నాయి ఆ బోర్లలో నీటిమట్టం ఎన్ని అడుగులలో ఉన్నాయి అదేవిధంగా గ్రామాలలో రైతులకు నీటి వాడకం ఏ పంటకు ఎంత నీరు వాడుకోవాలి ఒక్కొక్క పంటకు ఎంత నీరు అవసరం అని రైతులకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో శంకర్ రెడ్డి. బ్రహ్మానందరెడ్డి. సుదర్శన్. జన జాగృతి సంస్థ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు విరాళాలు సేకరించిన ఆక్స్ ఫర్డ్ స్కూల్ విద్యార్థులు




తనకల్లు, (శుభోదయం న్యూస్) : విజయవాడ వరద బాధితుల కోసం శ్రీ శారద హై స్కూల్ మరియు ఆక్స్ ఫర్డ్ స్కూల్ విద్యార్థులు కలిసి మొలకలచెరువులోని పురవీధుల్లో తిరిగి విరాళాలు సేకరించారు. మెయిన్



బజార్, పిటియం రోడ్, చెక్ పోస్ట్ రోడ్ కలియతిరిగి విరాళాలు సేకరించారు. సేకరించిన విరాళ మొత్తాన్ని సీఎం రిలీఫ్ ఫండ్ కి అందజేశారు. కార్యక్రమంలో శ్రీ శారద హై స్కూల్ కరస్పాండెంట్ సనత్ కుమార్ మరియు ఆక్స్ ఫర్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ సిద్ధారెడ్డి మరియు ఉపాధ్యాయులు రవిబాబు, సీనప్ప, నరసింహులు, సుజాత, రమామని, నూర్ మహమ్మద్, రవీంద్ర, మరియు ఆయా పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు నజీర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

## ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు



నల్లచెరువు, (శుభోదయం న్యూస్): క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ఆరోగ్యానికి దోహదపడుతాయని జిల్లా విద్యాధికారిని యు.మీనాక్షి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ జి ఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా



పోటీల కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారుయ.ఈ క్రీడా పోటీలలో అండర్-14,అండర్ -17 విభాగాల నందు బాల,బాలికల విభాగాలుగా క్రీడా పోటీలను నిర్వహించారు.ఈ క్రీడా పోటీలలో వాలీబాల్,కబడ్డీ,షాటిల్,చెస్ యోగ తదితర క్రీడలను నిర్వహించారు. ఈ మండల స్థాయి క్రీడా పోటీలలో నైపుణ్యం కనపరిచిన క్రీడాకారులు నియోజకవర్గస్థాయిలో పోటీ పడతారని మండల ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీల కోఆర్డినేటర్ వాదలపల్లి షఫీ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి తిరుపాల్ నాయక్, ఉపాధ్యాయులు శ్రీనాథ్ రెడ్డి గౌస్ పీర్,పీడీలు సంధ్య, సుజాత, హరి, తదితర ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థుల పాల్గొన్నారు.

# నేడే "డైల్ యువర్ డిపో మేనేజర్" ప్రోగ్రాం!

టంగుటూరు, (శుభోదయం న్యూస్): ఒంగోలు డిపో పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించిన ఏపీఎస్ ఆర్టీసీ సేవల్లో లోపాలు ఉన్నట్లయితే, ఈరోజు జరిగే 'డైల్ యువర్ డిఎం' ఒంగోలు కార్యక్రమంలో వినియోగదారులు ఫిర్యాదు చేసి, ఆర్టీసీ సేవలోపాలను మరియు సలహాలను తెలియజేయవచ్చునని డిపో మేనేజర్ డి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిర్యాదులు తెలియజేయవలసిన నంబరు 9959225695 లో ఉదయం 11 గంటల నుండి 12 గంటల మధ్యకాలంలో ఈ నెంబర్కు కాల్ చేసి సమస్యలను నివృత్తి చేసుకోవచ్చున్నారు.

## మట్టి అక్రమార్కులపై
## కొరడ ఝులిపించిన దుత్తలూరు సబ్ ఇన్స్పెక్టర్ ఆదిలక్ష్మి

ఒక జేసిబి, మూడు టిప్పర్లు సీజ్



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం దుత్తలూరు మండలంలోని ఏరుకొల్లు లో ప్రభుత్వ భూమిలో కొంతమంది గుత్తే దారులు ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి రవాణా చేస్తున్నారని ఆ గ్రామ విఆర్ఓ ఎస్సై ఆదిలక్ష్మి కి పిర్యాదు అందించారు. పిర్యాదు అందుకున్న ఎస్సై సిబ్బంది తో ఘటన స్థలానికి చేరుకొని ఒక జెసిబి, మూడు టిప్పర్లు ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఆమె తెలిపారు.

## సిఐ భీమా నాయక్, ఎస్సై ఎం వెంకట రాజేష్ ల సేవలు అభినందనీయం (ఏ ఏం సి చైర్మన్ యారవ శ్రీను)



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):పామూరు పట్టణంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన గణేష్ నిమజ్జన వేడుకలను కేవలం పది రోజుల వ్యవధిలో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన సీఐ ఎం



బీమా నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ ఎం వెంకట రాజేష్ లను, పోలీస్ సిబ్బందిని కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు స్థానిక మండల టిడిపి నాయకులతో కలిసి వారిని అభినందించి, స్వీట్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 40 పైగా గణేష్ విగ్రహాలను పట్టణంలో ఏర్పాటు చేసిన సందర్భంగా గణేష్ విగ్రహ కమిటీ సభ్యులతో పోలీస్ అధికారులు ముందస్తుగా సమావేశాలు ఏర్పాటు చేసి వారికి తగు జాగ్రత్తలను సూచించడం జరిగింది. పోలీస్



అధికారుల ముందస్తు చర్యలతో గణేష్ నిమజ్జన వేడుకలు ఎంతో ప్రశాంతంగా, చిన్న వివాదం కూడా లేకుండా విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా స్థానిక పోలీస్ అధికారులను టిడిపి నాయకులు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యారవ శ్రీనివాసులు బొల్లా నరసింహారావు, సయ్యద్ అమీర్ బాబు, కోటిరెడ్డి, పిడుగు శ్రీనివాసులు, మెంటా నరసింహారావు, వాయునేని రాఘవ, అల్లు శ్రీను, సరాబు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం

తనకల్లు, (శుభోధయం న్యూస్): కదిరి డివిజన్ పరిధిలో గల కదిరి, తలుపుల, గాండ్లపెంట, ముదిగుబ్బ, ఎన్ పి కుంట, నల్లమాడ, ఒ.డి చెరువు మరియు అమడగూరు మండలాల విద్యుత్ వినియోగదారులకు, తెలియజేయడమేమనగా.ఈ రోజు అనగా 14.09.2024 తారీకున కుటాగుళ్ల 132/33 కేవీ సబ్ స్టేషన్ నందు మరమ్మత్తుల కారణంగా పై మండలాలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తెలిపారు.కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా కోరడమైనది.

# దళిత జర్నలిస్ట్ చైతన్య సదస్సు జయప్రదం చేద్దాం

దళిత జర్నలిస్ట్ చైతన్య సదస్సు కరపత్రాలను ఆవిష్కరించిన నేతలు



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): ఈనెల 27న రవీంద్రభారతిలో జరిగే దళిత జర్నలిస్టుల చైతన్య సభను ప్రతి దళిత జర్నలిస్టు హాజరై విజయవంతం చేయాలని, దళిత జర్నలిస్ట్ ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రాజు తెలిపారు. శుక్రవారం నాడు తిరుమలగిరి తహసిల్దార్ అశోక్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆరేపల్లి పరశురామ్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంపన్న ప్రతాప్, కంటోన్మెంట్ బోర్డు సభ్యులు ప్యారసాని శ్యామ్ కుమార్, చేతుల మీదుగా, దళిత జర్నలిస్ట్ ఫోరం చైతన్య సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దళిత జర్నలిస్ట్ ఫోరం గ్రేటర్ హైదరాబాద్ గౌరవ అధ్యక్షులు బాబురావు, ప్రధాన కార్యదర్శి మీసాల ఎల్లేష్ లు మాట్లాడుతూ... దళిత జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో మొదటి ప్రధాన కల్పించాలని, అక్రిడేషన్



కమిటీలో స్థానం కల్పించాలని, దళిత సీనియర్ జర్నలిస్టులకు నామినేట్ పోస్టులు కల్పించాలని వివిధ అంశాలపై సభ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రతి జర్నలిస్టు 27న రవీంద్ర భారతిలో జరిగే కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టు ఫోరం గ్రేటర్ హైదరాబాద్ కార్యవర్గ సభ్యులు రాయుడు, రఘురాజు, సాగర్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుతంగా నిమర్జనాలు జరపాలి



పాపన్నపేట,(శుభోదయం న్యూస్):పాపన్నపేట మండల ప్రజలు శాంతియుతంగా భక్తి శ్రద్ధలతో వినాయక నిమర్జనాలు చేయాలని స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.చెరువుల నిండుగా ఉన్నందునా నిమర్జన సమయంలో వాటి వద్దకు చిన్న పిల్లలను తీసుకెళ్లవద్దని తెలిపారు.రాత్రి అయ్యేలోపు నిమర్జనాలు చేసే విధంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.అధిక సౌండ్ ఉన్న స్పీకర్లు,డీజేలు ఉపయోగించకూడదని పేర్కొన్నారు.ప్రశాంత వాతావరణంలో నిమర్జన వేడుకలు జరుపుకోవాలని తెలిపారు.

# విద్యార్థులు మంచివైపు పయనించాలి

ఘనంగా కుంకుమార్చన..క్విజ్ పోటీ






పాపన్నపేట, (శుభోదయం న్యూస్): పాపన్నపేట లోని నెహ్రూ విగ్రహం వద్ద గణేష్ మండపంలో నవయువ సేవా సంఘము ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కుంకుమార్చన పూజలో గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అర్చకులు దిగంబర శర్మ ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం నిర్వహించిన క్విజ్ పోటీలో పాపన్నపేట జిల్లా ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.విద్యార్థులు పాటలు పాడారు.విజేతలకు స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.విద్యార్థి దశ కీలకమని మంచి వైపే విద్యార్థులు పయనించాలని పేర్కొన్నారు.ఇందులో భాగంగా ఏఎస్ఐ సంగన్న,ఉపాధ్యాయులు మోహన్ రావు,యాదయ్య,కృష్ణ కాంత్, వేణుగోపాల్, నాగరాజు,సంఘము సభ్యులు,స్థానికులు సురేందర్ సింగ్,సాయివికాస్,దిలీప్,నితిన్,ఆంజనేయులు,శశికాంత్,గ్రామ మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్,నరేందర్ గౌడ్,చోటు తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై రాళ్ల దాడి అమానుషం

ఖండించిన రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



పటాన్చెరు: (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల బీఆర్ఎస్ నాయకులు ను అదుపు తీసుకున్న పోలీసులుటిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై శేరిలింగంపల్లి బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అనుచరులు దౌర్జన్యంగా ఇంటిని ముట్టడించి రాళ్లతో దాడి చేయడం అమానిసమని దీనిని టిఆర్ఎస్ పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నట్లు రాష్ట్ర టిఆర్ఎస్ నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పిలుపుమేరకు పిలుపుమేరకు కౌశిక్ రెడ్డి మద్దతుగా గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు హైదరాబాద్ తరులుతుంటే గుమ్మడల పోలీస్ స్టేషన్ పరిధిలో బీఆర్ఎస్ కార్యకర్తలను అదుపులో తీసుకొని వ్యక్తిగత పూజిత విడుదల చేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ నేత జాతిపిత కెసిఆర్ సాధ్యంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సంగతి తెలంగాణ ప్రజలందరూ ఎప్పుడు మర్చిపోరు అన్నారు అలాంటి తెలంగాణ రాష్ట్ర పార్టీని వెన్నుపోటు పొడిచిన ఎమ్మెల్యే అరికపూడి గాంధీ లాంటి వ్యక్తిని తెలంగాణ ప్రజలు ఎప్పుడు క్షమించరన్నారు. కెసిఆర్ పిలుపుమేరకు బిఆర్ఎస్ కార్యకర్తలు సమన్వయం పాటిస్తున్నారని అన్నారు.

# రేవంత్ రెడ్డి సర్కార్ తిరు అప్రజా స్వామికం

ఎస్సీ సెల్ అధ్యక్షుడు గణేష్ జిన్నారం మండలం



పటాన్చెరు: (శుభోదయం న్యూస్) : కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి చేయడంతో పాటు సీనియర్ లెజిస్లేచర్ అయినటువంటి మాజీ మంత్రి హరీష్ రావు ను ఎమ్మెల్యే లను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నం ప్రస్తుత చర్యలు చూస్తుంటే రాష్ట్రంలో ప్రజా పాలన కాదు అప్రజాస్వామిక పాలన సాగుతున్నట్టు స్పష్టంగా అర్థం అవుతుంది. అక్రమంగా కౌశిక్ రెడ్డి ఇంటిపై గుండాలతో దాడి చేయడమే కాకుండా, శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిని బలవంతంగా వ్యాన్లలోలో కుక్కి వంద కిలోమీటర్లు తిప్పడం స్వూస్తుంటే పాలకుల శాడిజం ఎంతగా పెరిగిందో అర్థం చేసుకోవచ్చు. అధికారం ఎవ్వరికి శాశ్వతం కాదని అక్రమంగా అదుపులోకి తీసుకున్న వారిని వెంటనే విడుదల చేయాలని హరీష్ రావు పట్ల దురుసుగా ప్రవర్తించిన అధికారులపట్ల, కౌశిక్ రెడ్డి ఇంటీపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాను అని జిన్నారం మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గణేష్ అన్నారు.

# అట్టహాసంగా..అన్నదానం



పాపన్నపేట, (శుభోదయం న్యూస్): పాపన్నపేట దుర్గమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన గణేష్ మండప ప్రాంగణంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు.అన్నదాతగా దుర్గాగౌడ్,అభిషేక్ గౌడ్ సహకారం అందించారు.గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి వినాయకుడిని దర్శించుకున్నారు.ఆలయ ప్రాంగణం సందడి నెలకొంది.

## ఖబర్దార్ ఆర్కే పూడి గాంధీ
## ఆర్కే పూడి గాంధీ దిష్టి భోమ్మ దహనం చేసిన బి ఆర్ స్ పార్టీ నాయకులు




పటాన్చెరు: (శుభోదయం న్యూస్):శుక్రవారం బి ఆర్ స్ పార్టీ యూవత అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్కే పూడి గాంధీ ఇంటి కి వెళ్లి బి ఆర్ స్ పార్టీ కండువా కాపాడానికి పిలుపు ఇస్తే మా ఎమ్మెల్యే లు ఎమ్మెల్సీ లు నాయకులు కార్యకర్తల ఎక్కడికి అక్కడ అరెస్ట్ చేసి లాఠీ ఛార్జ్ చేయడం తీవ్రంగా కండిస్తూ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటి పైన నిన్న ప్రభుత్వం సహకారం తో దాడి చేయడం సిగ్గు చేటు ఇలాంటి అరెస్ట్ లు బి ఆర్ స్ పార్టీ ని నాయకుల ఏమి చేయలేవు అని తెలుపుతూ ఆర్కే పూడి గాంధీ దిష్టి భోమ్మ దహనం చేయండి జరిగింది ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు వెంకటేష్ గౌడ్ బి ఆర్ స్ పార్టీ మండల అధ్యక్షులు రాజేష్ నాయకులు మాజీ ఎంపీటీసీ ఆకుల భార్గవ్ నరేందర్ గ్రామ కమిటీ అధ్యక్షులు బాలు గణేష్ మీట్టు సురేష్ మహేష్ జీతూ శ్రీకాంత్ ప్రణీత్ హామర్ సింగ్ మధు గౌడ్ ఆదర్శ అరవింద్, మహేందర్ వర్మ,అజయ్ లతిప్ మోసు తదితరులు పాల్గొన్నారు.

## సూరం రవీందర్, దేవేందర్, గార్ల తల్లి మరణించగా వారిని ఎన్ ఎస్.ఆర్ సమస్త అధినేత సంపత్ రావు పరామర్శ...



కొత్తపల్లి, (శుభోదయం న్యూస్): ఈరోజు గోరి కొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు సూరం రవీందర్ సూరం వీరేందర్ గార్ల తల్లి సూరం జయలక్ష్మి ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్ ఎస్ ఆర్ సంస్థల అధినేత సంపత్ రావు రేగొండ పి ఏ సి ఎస్ చైర్మన్ నడిపల్లి విజ్జన్ రావు, కాంగ్రెస్ నాయకులు మోడం ఉమేష్ గౌడ్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు కట్ల సదయ్య,. రేగొండ మాజీ ఎంపీటీసీ మైస బిక్షపతి దమ్మన్నపేట మాజీ ఎంపీటీసీ ఆయిల్ శ్రీధర్ గౌడ్ మంచనగిరి వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి హాస్పిటల్ లో పదోన్నతి పొందిన డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్



గోదావరిఖని టౌన్, సెప్టెంబర్13, (శుభోదయం న్యూస్) : గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పిటల్ లో డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ గారికి ఉప చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా పదోన్నతి పొందిన శుభ సందర్భంగా అభినందనలు తెలియజేసి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానించిన రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ ముస్తఫా సీనియర్ నాయకులుగట్ల రమేష్,ధూళికట సతీష్ ,కొక్కిరాల శ్రీనివాస్,6వ డివిజన్ ఇంచార్జ్ గడ్డం శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ కుడిదల శివ,కరెంగుల సురేష్,మహేష్,గౌస్ ,శ్రీకాంత్,సందేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రసూతి విభాగంలో సమస్యలపై దృష్టి పెట్టాలి



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్) :ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలకు ప్రధాన ఆస్పత్రి అయిన స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రసూతి విభాగంలో చాలా కాలంగా సమస్యలు మహిళలను, పిల్లలను, రోగులను వేధిస్తున్నాయి. ప్రధానంగా గర్భిణీ స్త్రీలు పురుడు పోసుకునేందుకు (డెలివరీ) భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇక్కడకు ఏజెన్సీ , గ్రామీణ ప్రాంతాల నుండి అధిక శాతం మంది పేదవారు వందలాదిమంది డెలివరీ కోసం వస్తుంటారు. అయితే ఇక్కడ విధుల్లో ఉండాల్సిన డాక్టర్లు గాని, నర్సులు గాని, అనుబంధ విభాగాల సిబ్బంది గాని సక్రమంగా ఉండకపోగా, ఉన్న సమయంలో కూడా తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని రోగులు వారి బంధువులు విమ ర్శిస్తున్నారు. గర్భిణీ స్త్రీలకు ఇక్కడ పురుడు పోచుకుంటే వారి బిడ్డలు బతుకుతారో లేదో అనే భయాందోళన ల మధ్య బిక్కు బిక్కుమంటూ కాలం గడుపుతుంటారు. నిరుపేదలు, నిరక్షరాసులు ఆరోగ్యపరంగా పలు సమస్యలు ఎదురైనప్పుడు వాటిని సంబంధిత డాక్టర్ల, నర్సుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ మేరకు చెందిన ఆకుల ఈశ్వర్ రావు కుమార్తె కేతా వాసవి దుర్గ తొలిసారిగా డెలివరీ చేసుకునేందుకు ప్రసూతి విభాగంలో ఈనెల 5వ తేదీన జాయిన్ అవ్వగా, సంబంధిత డాక్టర్ల, నర్సుల పరివేక్షణ లోపం వల్ల బిడ్డ పురిట్లోనే మృతి చెందిన దానిపై వివాదం తలెత్తింది. ఈ సంఘటనపై ఆకుల ఈశ్వర్ రావు కొందరు అనుచరులతో ఆస్పత్రి సూపరిండెండెంట్ డాక్టర్ సూర్య ప్రభను కలిసి విధుల్లో నిర్లక్ష్యం వహించిన డాక్టర్లు సిబ్బందిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సంఘటనపై విచారణ జరిపిస్తామని, ఇటువంటి సంఘటనలు పునరావతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు.

## రోజుకి 2.5 కిలోల మాంసం తినే ప్రపంచంలోనే అతి భయంకరమైన బాడీబిల్డర్ మృతి.. కారణం ఇదేనంట..!



ప్రపంచంలోనే అతి భయంకరమైన బాడీబిల్డర్‌గా పేరొందిన వ్యక్తి అతి చిన్న వయసులోనే కన్నుమూశాడు. బెలారస్‌కు చెందిన బాడీ బిల్డర్ ఇల్లియా యెఫిమ్ చిక్ 36 ఏళ్ల వయసులో చనిపోయాడు. ఆరు అడుగుల ఎత్తు, భయంకరమైన శరీర ఆకృతితో ప్రసిద్ధి చెందిన యోఫిమ్ చిక్ గుండెపోటుతో మృతిచెందినట్టుగా తెలిసింది. ఇటీవల గుండెపోటుకు గురైన అతను ఆ తరువాత కోమాలోకి వెళ్లి కొద్దిరోజులకు మృతి చెందినట్లు సమాచారం. తాను రోజుకు 16,500 కేలరీల ఆహారాన్ని తీసుకుంటానని, ఇందులో 2.5 కిలోల మాంసం కూడా ఉంటుందని గతంలో ఉండే అఇల్లియా చెప్పాడు. రోజుకు ఏడు సార్లు తింటానని చెప్పాడు.. 6 అడుగులకు పైగా పొడువు తని బరువు దాదాపు 155 కిలోలు. సెప్టెంబరు 6, 2024న యెఫిమ్‌చిక్‌కి ఇంట్లోనే గుండెపోటు వచ్చిందని తెలిసింది. కుటుంబ సభ్యులు వెంటనే అతనికి సీపీఆర్ చేశారు. హుటాహుటిన విమానంలో ఆస్పత్రికి తరలించారు. కానీ, అప్పటికే అతడికి బ్రెయిన్ డెడ్ అయినట్టుగా వైద్యులు వెల్లడించారు. ఈ క్రమంలోనే కోమాలోకి వెళ్లిన యోఫిమ్ చిక్ ఇటీవలే తుదిశ్వాస విడిచినట్టుగా తెలిసింది.

## ఏపీ రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా బాలినేని.. పార్టీ మార్పు పక్కాగా.. తాజా అప్‌డేట్



అమరావతి : ఏపీ రాజకీయాల్లో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి హాట్‌టాపిక్ మారారు. వైసీపీ అధిష్ఠానంతో విభేదించి పార్టీని వీడేందుకు సిద్ధమయ్యారనే ప్రచారం కాకరేపుతోంది. నేడో రేపో పార్టీ మారతారని జోరుగా టాక్ నడుస్తోంది. అంతేకాదు.. పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్నా బాలినేని ఖండించకపోవడంతో ఊహాగానాలకు మరింత ఊతమిచ్చినట్లు అవుతోంది. దాంతో.. బాలినేని వైసీపీకి గుడ్ బై చెప్పడం ఖాయమని కామెంట్స్ తెరపైకి వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే.. బాలినేనిని బుజ్జగించేందుకు వైసీపీ ముఖ్యనేతలు రంగంలోకి దిగారు. హైదరాబాద్‌లో ఉన్న బాలినేని ఇంటికి మాజీ మంత్రి విడుదల రజినీతో పాటు కీలక నేతలు వచ్చి.. ఆయన్ను బుజ్జగించే ప్రయత్నం చేశారు. పార్టీ మారొద్దని విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. అంతకుముందు హైదరాబాద్‌లోనే ఒంగోలుకు చెందిన పలువురు ముఖ్యనేతలతో బాలినేని భేటీ అయ్యారు. ఈ సమావేశానికి ఒంగోలు వైసీపీ కార్పొరేటర్లు హాజరు కాగా.. పార్టీ మారే అంశంపై సమాలోచనలు చేసినట్లు టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే అనుచరులు, కార్యకర్తలతో బాలినేని వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. అటు.. రజినీ సారథ్యంలో వైసీపీ ముఖ్య నేతలు రావడం.. ఇటు.. వరుస భేటీలతో బాలినేని పార్టీ మార్పు ప్రచారానికి మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. వాస్తవానికి.. బాలినేని ఎప్పటినుంచో అసంతృప్తిగా ఉన్నారు. గత జగన్ ప్రభుత్వంలో.. రెండోసారి విస్తరణలో మంత్రి పదవి నుంచి తొలగించడం.. గత ఎన్నికల్లో ఒంగోలు ఎంపీ సీటు నిర్ణయం సహా జిల్లా ఇన్‌చార్జ్ బాధ్యతలు చెవిరెడ్డికి ఇవ్వడం.. ఆ తర్వాత.. వైసీపీ ఘోరంగా ఓటమి పాలవడంతో బాలినేని పార్టీ మారబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇదిలావుంటే.. బాలినేని వైసీపీకి గుడ్ బై చెప్తే.. ఆ తర్వాత ఏ పార్టీలో చేరతారనే అంశంపైనా చర్చలు జోరుగారస్తుతం.ది ఆసక్తి రేపుతోంది.. ఏపీలో అధికారంలోనున్న కూటమి పార్టీల్లో ఏ పార్టీలో జాయిన్ సాగుతున్నాయి. ప్అవుతారనే బాలినేని పార్టీమార్పు ప్రచారంపై ఎన్నికల్లో ఆయన ప్రత్యర్థి, టీడీపీ ఎమ్మెల్యే.. దామచర్ల జనార్ధన్ స్పందించారు. బాలినేని చెప్పేదొకటి.. చేసేదొకటని.. వయసు రీత్యా ఆయన ఇంట్లో కూర్చుంటే బాగుంటుందన్నారు. ఎన్నికల ముందు కూడా ఇలానే పార్టీ మారతనని బాలినేని ప్రచారం చేశారని తెలిపారు.

## ఎట్టకేలకు బెయిల్.. జైలు నుంచి ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ విడుదల.. ఘన స్వాగతం పలికి అభిమానులు..




ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ 156 రోజుల తర్వాత తీహార్ జైలు నుంచి విడుదలయ్యారు. తీహార్ జైలు వెలుపల వచ్చిన సీఎంకు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘనస్వాగతం పలికారు. తీహార్ జైలు వెలుపల పార్టీ పెద్ద నాయకులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఎం సతీమణి సునీతా కేజ్రీవాల్, ఆమె కుమార్తె కూడా ఉన్నారు. కేజ్రీవాల్‌కు స్వాగతం పలికేందుకు పంజాబ్ సీఎం మాన్ కూడా తరలివచ్చారు. తీహార్ నుంచి సీఎం కేజ్రీవాల్ రోడ్ షో చేస్తూ ఆయన ఇంటికి వెళ్లారు. 10 లక్షల బాండ్‌పై శుక్రవారం(సెప్టెంబర్ 13) ఉదయం కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. ఈడీ కేసులో ఇప్పటికే కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ లభించింది. ఎక్సైజ్ కేసులో అరవింద్ కేజ్రీవాల్‌ను ఈ ఏడాది మార్చి 21న ఈడీ, జూన్ 26న సీబీఐ అరెస్ట్ చేసింది. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత ఆయన మాట్లాడుతూ.. జీవితంలో చాలా కష్టపడ్డాను, చాలా కష్టాలను ఎదుర్కొన్నాను, కానీ దేవుడు నన్ను అడుగడుగునా ఆదుకున్నాడు. అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇచ్చారు. ప్రజల ప్రార్థనల వల్లే జైలు నుంచి బయటకు వచ్చానని కేజ్రీవాల్ అన్నారు. నా ధైర్యం 100 రెట్లు పెరిగింది. దేశాన్ని నిర్వీర్యం చేసేందుకు దేశ వ్యతిరేక శక్తులు పని చేస్తున్నాయి.. వారిపై పోరాడుతూనే ఉంటానన్నారు.

## తెలుగు రాష్ట్రాలకు.. ప్రధాని మోదీ గణపతి నవరాత్రుల కానుక.. థ్యాంక్స్ చెప్పిన కిషన్ రెడ్డి



తెలుగు ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వినాయక నవరాత్రుల గిఫ్ట్ అందించారు. ప్రజల రవాణా సౌకర్యాలను మెరుగుపరిచే ఉద్దేశంతో.. రైలు కనెక్టివిటీని మరింత పెంచుతున్నారు. ఈ మేరకు కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి వివరాలు వెల్లడించారు. వందేభారత్ రైళ్ల పరంపరలో భాగంగా.. మరో రెండు రైళ్లను తెలుగు రాష్ట్రాలకు కేటాయిస్తూ ప్రధాని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే 4 వందేభారత్ రైళ్లు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుంచి సర్వీసులు అందిస్తుండగా.. తాజాగా 5వ వందేభారత్ రైలును కూడా ప్రధాని కేటాయించారని కిషన్ రెడ్డి వెల్లడించారు. ఈ రైలు సికింద్రాబాద్, నాగ్‌పూర్ మధ్య సేవలు అందించనుంది. ఇదే క్రమంలో విశాఖ, దుర్గ్ (ఛత్తీస్‌గఢ్) మధ్య మరో వందేభారత్ ట్రైన్ అందుబాటులోకి రానుంది. ఈ రెండు రైళ్లను సెప్టెంబర్ 16న ప్రధానమంత్రి అహ్మదాబాద్ నుంచి లాంచనంగా ప్రారంభించనున్నారు. ఆ రోజు ప్రధానమంత్రి దేశవ్యాప్తంగా 10 వందేభారత్ ట్రైన్స్‌కు పచ్చజెండా ఊపనున్నారు. సామాన్య ప్రజలకు వందే భారత్ ట్రైన్స్ అనువుగా ఉండటంతో.. ఎక్కువమంది ఆదరిస్తున్నారని , 2024- 2025 ఆర్థిక సంవత్సరంలో 100 శాతం కంటే ఎక్కువ ఆక్యుపెన్సీ ఉండటం కారణంగా.. కేంద్ర ప్రభుత్వం ఈ రైళ్లతో వీలైనన్ని ప్రాంతాలను అనుసంధానించేందుకు ప్రణాళికలు రూపొందిస్తుందని కిషన్ రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్- నాగ్‌పూర్ వందేభారత్ ట్రైన్.. నాగ్‌పూర్ నుండి మార్నింగ్ 5:00 గంటలకు స్టార్టయ్యి మధ్యాహ్నం 12:15 గంటలకు సికింద్రాబాద్ రీచ్ అవుతుంది. రిటన్ జర్నీలో సికింద్రాబాద్ నుంచి మధ్యాహ్నం 1:00 గంటలకు బయలుదేరి రాత్రి 8:20 గంటలకు నాగ్‌పూర్ రీచ్ అవుతుంది. 578 కిలోమీటర్ల ప్రయాణాన్ని 7.15 గంటల్లో కంప్లీట్ చేయనుంది. ఈ ట్రైన్‌కు కాజీపేట, రామగుండం, బల్హార్షా, చంద్రాపూర్, సేవాగ్రామ్ స్టేషన్లలో హాల్టింగ్ ఉంది. అటు ఏపీ ప్రజల కోసం..విశాఖ నుంచి ఛత్తీస్‌గఢ్ లోని దుర్గ్ ప్రాంతానికి వెళ్లనున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్.. రాయ్‌పూర్, మహాసముంద్, ఖరియార్ రోడ్, కాంతబంజి, తిత్లాగఢ్, కేసింగా, రాయగడ, విజయనగరం మీదుగా విజాగ్ రీచ్ అవ్వనుంది. ఈ సర్వీస్ మూడు రాష్ట్రాల (ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా) పాసింజర్స్‌కు సర్వీసు అందిస్తుందని కిషన్ రెడ్డి తెలిపారు.

# షాకింగ్: కోల్‌కతాలోని - ఆర్‌జి' ఆసుపత్రి మార్చురీలో శవాలతో సెక్స్, సెక్స్ రాకెట్





: "సిబిఐ' విచారణలో వెల్లడైన షాకింగ్ సమాచారం!

కోల్‌కతా : మహిళా ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం మరియు హత్యపై కొనసాగుతున్న దర్యాప్తులో, ఆర్‌జి కర్ ఆసుపత్రిలో అవినీతి మరియు అక్రమ కార్యకలాపాలకు సంబంధించిన ఆధారాలను సిబిఐ కనుగొన్నట్లు బెంగాలీ మీడియా బుధవారం (11 సెప్టెంబర్ 2024) నివేదించింది. అవినీతి మరియు ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాల కోసం సీబీఐ స్కానర్ కింద ఒక ప్రదేశం %=+% కర్ హాస్పిటల్ యొక్క మార్చురీ, ఇది మృతదేహాలతో సెక్స్ వీడియోలను రికార్డ్ చేయడం మరియు నెక్రోఫిలిక్ పోర్న్ రాకెట్‌లను నడుపుతున్న వ్యాపారంలో ఉన్నట్లు నివేదించబడింది. ఇంకా, 2021 నుండి ప్రతి ఆర్థిక సంవత్సరానికి కనీసం 60 నుండి 70 మృతదేహాలను గుర్తించడం లేదని సిబిఐ వర్గాలు పేర్కొన్నాయి. ఆర్జీ కర్ ఆసుపత్రి ఇప్పుడు మరో వివాదంలో చిక్కుకుంది.ఆస్పత్రిలోని మార్చురీలో రాత్రింబవళ్లు అక్రమ కార్యకలాపాలు సాగుతున్నట్లు వెలుగులోకి వచ్చింది. నివేదికల ప్రకారం, ట్రైనీ వైద్యురాలిపై అత్యాచారం మరియు హత్య కేసులో అరెస్టయిన నిందితుడు సంజయ్ రాయ్‌తో సహా చాలా మంది వ్యక్తులు ప్రతిరోజూ రాత్రి 7:30-8 గంటలకు మూసివేయబడే ఆసుపత్రి మార్చురీకి రాత్రిపూట అపరిమిత ప్రవేశం ఉంది. స్పష్టంగా, రాత్రిపూట పోస్ట్‌మార్టం చేయరు మరియు రాత్రి పూట మార్చురీలు మూసివేయబడతాయి. మెయిన్ డోర్ కీ డిపార్ట్‌మెంట్ హెడ్ వద్ద ఉంచబడుతుంది. మృతదేహం అర్ధరాత్రి వచ్చినా వెనుక ద్వారం ద్వారా మార్చురీకి తీసుకువస్తున్నారు. అయితే, ప్రజలకు మార్చురీకి రాత్రి ప్రవేశం లేదని, శవాలను కోల్డ్ ఛాంబర్ నుండి అర్ధరాత్రి బయటకు తీయడం మరియు నెక్రోఫిలిక్ నేరస్థులు మృతదేహాలతో సంభోగం చేసి వారి మొబైల్ ఫోన్‌లలో అశ్లీల చర్యలను రికార్డ్ చేసినట్లు పరిశోధకులు భావిస్తున్నారు. ఏజెన్సీ వర్గాల సమాచారం ప్రకారం, ఆర్‌జి కర్ ఆసుపత్రి మార్చురీలో సంజయ్ మొబైల్ ఫోన్‌లో రికార్డ్ చేసిన వీడియోలను వారు కనుగొన్నారు. ఈ ఫోటోలు మరియు వీడియోలలో, అతను మరియు ఇతరులు శవాగారం లోపల మృతదేహాలతో లైంగిక సంబంధం కలిగి ఉన్నారని చెప్పారు. ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం చేసి హత్య చేసిన కేసులో కోల్‌కతా పోలీసులు సంజయ్ రాయ్‌ను ఆగస్టు 9 రాత్రి అరెస్టు చేశారు. ఆ సమయంలో, నిందితుడికి అశ్లీలతపై తీవ్రమైన అభిరుచి ఉందని, భారతదేశంలో నిషేధించబడిన అనేక పోర్న్ వీడియోలను అతని మొబైల్ ఫోన్ నుండి స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. ఇందులో మృతదేహాలు లేదా నెక్రోఫిలియాతో సంభోగం వీడియోలు ఉన్నాయి. పరిశోధకుల ప్రకారం, వాటిలో కొన్ని ఆసుపత్రి మార్చురీ నుండి తీసుకోబడ్డాయి. ఆస్పత్రిలో మృతదేహాల చుట్టూ ఏళ్ల తరబడి అవినీతి గుట్టు రట్టయ్యిందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ సిండికేట్‌లో చాలా మంది ఉన్నారు. ఆనంద్ బజార్ ప్రెస్ దాని వెనుక అశ్లీల చక్రం ఉందని నివేదించింది. ఇలాంటి వీడియోలు విదేశాల్లో భారీ మొత్తానికి అమ్ముడుపోయాయన్న అనుమానాన్ని దర్యాప్తు అధికారులు తోసిపుచ్చలేదు. మృతదేహాలకు సంబంధించిన అశ్లీలతతో పాటు మెడికల్ కాలేజీ, ఆస్పత్రిలోని మార్చురీకి సంబంధించిన ఇతర అవినీతికి సంబంధించిన ఆధారాలను కూడా సీబీఐ కనుగొంది. 2021 నుంచి ప్రతి ఆర్థిక సంవత్సరానికి కనీసం 60 నుంచి 70 మృతదేహాలు ఆచూకీ తెలియడం లేదు. శరీర భాగాలే పెద్ద సమస్య. మృతదేహాల నుంచి అస్థిపంజరాలను తొలగించి విడివిడిగా విక్రయించినట్లు డిటెక్టివ్‌లు అనుమానిస్తున్నారు. మార్చురీ రిజిష్టర్‌లో మృతదేహాలకు సంబంధించి సరైన రికార్డు కూడా లేదని తేలింది. మార్చురీ సెక్స్, వ్యభిచారం, తప్పిపోయిన మృతదేహాలు, అవినీతి: కోల్‌కతాలోని ఆర్‌జి కర్ హాస్పిటల్‌లో షాకింగ్ చట్టవిరుద్ధ కార్యకలాపాలను సిబిఐ విచారణ వెల్లడించింది.

# 2 రోజుల్లో (15న) భూమిని ఢీకొట్టనున్న భారీ శకలం : ఎక్కడ పడనుంది.. ఏం జరగబోతుంది..?



మరో రెండు రోజుల్లో భూమి దగ్గరగా ఓ ఆస్ట్రాయిడ్ ప్రయాణించనుంది. అనుకోని పరిణామాలు వల్ల ఆ గ్రహశకలం భూమి మీద కూడా పడవచ్చని ఖగోళశాస్త్రవేత్తలు అంటున్నారు. దాదాపు రెండు ఫుట్ బాల్ కోర్టుల అంత పరిమాణం ఉన్న ఓ గ్రహశకలం భూమివైపుకు దూసుకొస్తున్నట్లు సైంటిస్టూలు హెచ్చరిస్తున్నారు.నాసా నిరంతరం భూమికి సమీపంలో ఉన్న వస్తువులను ట్రాక్ చేస్తుంది. ప్రతి 10 సంవత్సరాలకు ఓసారి ఇలాంటి సంఘటన జరుగుతుందని వర్చువల్ టెలిస్కోప్ ప్రాజెక్ట్ తెలిపింది. భూమి ఉత్తర అర్ధగోళం నుంచి క్లియర్ గా ఈ గ్రహశకలం కనిపిస్తుందని పరిశోధకులు చెప్తున్నారు. శాస్త్రవేత్తలు ఈ ఆస్ట్రాయిడ్ కు 2024 %ాచీ% అని పేరు పెట్టారు. 2024 సెప్టెంబర్ 15న 2024 %ాచీ% భూమికి 620,000 మైళ్ల దూరంలో వెళుతుంది. స్పెస్ లో ఈ దూరం అంత పెద్దది కాదని.. ఇది భూమి, చంద్రునికి మధ్య దూరానికి 2.6 రెట్లు మాత్రమే అని శాస్త్రవేత్తులు హెచ్చరిస్తున్నారు. 720 అడుగులు వెడల్పు ఉన్న ఈ గ్రహశకలం భూమిని తాకితే.. భారీగా నష్టం జరుగుతుందని అలర్ట్ చేస్తున్నారు ఖగోళ శాస్త్ర నిపుణులు. నాసా ప్రకారం.. 150 మీటర్లు (492 అడుగులు) కంటే పెద్దగా, 4.6 మిలియన్ మైళ్ల (7.4 మిలియన్ కిలోమీటర్లు) కంటే తక్కువ దగ్గరగా ఉన్న గ్రహశకలాలు భూమికి ప్రమాదకర గ్రహశకలాలు పరిగణించబడతాయి. ప్రస్తుతానికి ఈ 2024 %ాచీ% వల్ల భూమికి ఎలాంటి ప్రమాదం లేదని సైంటిస్టులు చెప్తున్నారు. ఉత్తర అర్ధగోళం నుంచి సెప్టెంబర్ 15న 2:30 సమయంలో టెలిస్కోప్‌లు లేదా బైనాక్యులర్ సాయంతో ఈ గ్రహశకలం చూడవచ్చు. నాసా ప్రకారం.. గ్రహశకలాలు 4.6 బిలియన్ సంవత్సరాల క్రితం సోలర్ ప్లానెట్ నుంచి ఏర్పడినాయి. తర్వాత రాతి ముక్కలుగా స్పేస్ లో మిగిలి పోయాయి. ఇవి వివిధ సైజుల్లో ఉంటాయి. ఆస్ట్రాయిడ్స్ సూర్యుని నుంచి వేర్వేరు దూరాలలో వేర్వేరు ప్రదేశాలలో ఏర్పడినందున.. ఏ రెండు కూడా ఒకేలా ఉండవు. చాలా గ్రహశకలాలు వివిధ రకాల రాళ్లతో తయారు చేయబడ్డాయి. కొన్నింటిలో నికెల్ మరియు ఇనుము వంటి లోహాలు, మట్టి ఉంటాయి.

# తొలిసారిగా అణు కర్మాగారాన్ని బహిరంగంగా ప్రదర్శించిన ఉత్తర కొరియా..






ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ భారీ మొత్తంలో అణ్వాయుధాలను తయారు చేయాలని ఆదేశించారు. ఉత్తర కొరియా తన అణు కర్మాగారానికి సంబంధించిన చిత్రాన్ని తొలిసారిగా షేర్ చేసింది. పెద్ద ఎత్తున అణ్వాయుధాలు తయారవుతున్న ప్రాంతాన్ని కిమ్ జోంగ్ సందర్శించినట్లు ఆ దేశ ప్రభుత్వ మీడియా శుక్రవారం(సెప్టెంబర్ 13) వెల్లడించింది. ఉత్తర కొరియా ప్రధాన అణు ఉత్పత్తి కేంద్రం యోంగ్‌బ్యోన్‌లో ఉంది. అయితే కిమ్ జోంగ్ సందర్శించిన ఫ్యాక్టరీ ఈ ప్రాంతంలో ఉందా లేదా అనేది వెల్లడించలేదు. ప్రస్తుతం, ఉత్తర కొరియా యురేనియం శుద్ధి కేంద్రం గురించి బహిరంగంగా వెల్లడించడం ఇదే తొలిసారి. యురేనియం శుద్ధీకరణకు సంబంధించి బహిరంగంగా బహిర్గతం చేయడం అమెరికా, దాని మిత్రదేశాలపై ఒత్తిడి తెచ్చే మార్గమని నిపుణులు భావిస్తున్నారు. అణు సుసంపన్నత కేంద్రానికి సంబంధించిన ఫోటోలను ఉత్తర కొరియా మీడియా షేర్ చేసిన తీరు, ఉత్తర కొరియా అణు సుసంపన్నత ఏ స్థాయిలో ఉందో ప్రపంచానికి అంచనా వేయవచ్చని నిపుణులు భావిస్తున్నారు. అణు సామర్థ్యాన్ని పెంచడానికి కిమ్ జోంగ్ ఆదేశాలు ఇచ్చారని కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ (%ఖజచీూ%) తన నివేదికలో పేర్కొంది. అణు సుసంపన్నత ప్రదేశానికి చేరుకున్న తర్వాత, కిమ్ జోంగ్ 'అణుశక్తి రంగం అద్భుతమైన సాంకేతిక శక్తిపై సంతృప్తి వ్యక్తం చేశారు.' ఈ సమయంలో, కిమ్ జోంగ్ యురేనియం ఎన్‌రిచ్‌మెంట్ బేస్ కంట్రోల్ రూమ్, నిర్మాణ స్థలాన్ని సందర్శించినట్లు వార్తా సంస్థ తెలిపింది. ఆయుధాల తయారీ సామర్థ్యాన్ని పెంచుకోవాలని ఆదేశించారు. ఉత్తర కొరియా ప్రభుత్వ మీడియా విడుదల చేసిన చిత్రాలలో, కిమ్ జోంగ్ నడుస్తున్న ప్రదేశంలో బూడిదరంగు గొట్టాల పొడవైన వరుసలు ఉన్నట్లు కనిపించింది. ప్రస్తుతం, కిమ్ జోంగ్ ఈ స్థలాన్ని సందర్శించినప్పుడు, ఇది ఎక్కడ ఉందో వార్తా సంస్థ వెల్లడించలేదు. ఆత్మరక్షణ కోసం అణ్వాయుధాల సంఖ్యను వేగంగా పెంచాలని కిమ్ జోంగ్ ఆదేశించినట్లు కెసియన్ఏ నివేదించింది. కిమ్ జాంగ్ ఈ అంశంపై చాలా సందర్భాల్లో ప్రకటనలు చేస్తూనే ఉన్నారు

## వణికిస్తున్న మంకీపాక్స్‌కు చెక్.. వ్యాక్సిన్ విడుదల




జెనీవా: ప్రపంచదేశాలను ప్రస్తుతం మంకీపాక్స్ వణికిస్తోంది. ఆఫ్రికాతో పాటు వివిధ దేశాల్లో మంకీపాక్స్ వేగంగా విస్తరిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. పెద్దవారిలో ఎంపాక్స్ నిరోధానికి రూపొందించిన వ్యాక్సిన్ అత్యవసర వినియోగానికి అనుమతి ఇచ్చింది. కాగా, పలు దేశాల్లో వేగంగా విస్తరిస్తున్న మంకీపాక్స్ నుంచి రక్షించడానికి బవేరియన్ నార్డిక్ తయారు చేసిన MVA-BN వ్యాక్సిన్‌ను ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా ఆఫ్రికా దేశాల్లో కేసులు భారీగా పెరుగుతున్నందున వ్యాప్తిని అరికట్టడంలో ఇది సహాయపడుతుందని ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ వ్యాక్సిన్‌ను 18 ఏళ్లు పైబడిన వారికి నాలుగు వారాల వ్యవధిలో రెండు-డోస్ ఇంజెక్షన్‌గా ఇవ్వవచ్చని, వ్యాక్సిన్‌ను 2-8 డిగ్రీల సెల్సియస్ వద్ద ఎనిమిది వారాల వరకు ఉంచవచ్చని వెల్లడించింది. ఇక, తయారీ సంస్థ ఒక్కటే కావడంతో ప్రస్తుతం పరిమిత సంఖ్యలోనే వ్యాక్సిన్ ఉత్పత్తి జరుగుతోంది. అయినప్పటికీ ముఖ్యమైన ప్రాంతాల్లో తక్షణమే ఈ వ్యాక్సిన్ అందించేందుకు ముమ్మర చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపునిచ్చింది. మరోవైపు.. అందుబాటులో ఉన్న డేటా ప్రకారం, మొదటి డోస్‌లో 76 శాతం ప్రభావాన్ని కలిగి ఉందని తెలుస్తుంది. తరువాత రెండో డోస్ 82 శాతం ప్రభావాన్ని కలిగి ఉంటుందని డబ్ల్యూహెచ్‌వో డైరెక్టర్ జనరల్ డాక్టర్ టెడ్రోస్ తెలిపారు. అంటువ్యాధులను నివారించడానికి, వ్యాప్తిని ఆపడానికి, ప్రాణాలను రక్షించడానికి, వ్యాక్సిన్‌లు అత్యంత అవసరం అని అన్నారు.

## మానవ వనరులను ఆకర్షించడంలో విఫలం



విదేశాల్లోని నైపుణ్యం కలిగిన మానవ వనరులను ఆకర్షించడంలో యూకే ప్రభుత్వం విఫలమవుతోంది. దానివల్ల రానున్న రోజుల్లో దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి క్షీణిస్తుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఇతర దేశాల నుంచి వెళ్లే వలసదారులు యూరప్‌లో పనిచేసేందుకు యూకేకు బదులుగా ఎక్కువ ఫ్రాన్స్, నెదర్లాండ్స్‌ను ఎంచుకుంటున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. యూకే ప్రభుత్వం నైపుణ్యాలు కలిగిన మానవ వనరులను ఆకర్షించడానికి ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఫలితం లేకుండాపోతుంది. ఆన్‌లైన్ జాబ్ సెర్చ్ వెబ్‌సైట్ ఇండీడ్ ఆరు నెలలపాటు సర్వే చేసి ఆసక్తికర విషయాలు వెల్లడించింది. దీని ప్రకారం..యూరప్‌లో ఉద్యోగం చేయాలని భావించేవారిలో ఎక్కువగా అత్యధిక ప్యాకేజీ ఆశిస్తున్నవారే ఉన్నారు. యూకే ఉద్యోగం చేయాలని చాలా మంది కోరుకుంటున్నారు. అయితే అక్కడి ప్రభుత్వ విధానాలు, తక్కువ వేతనాలు ఆఫర్ చేయడంతో ఆసక్తి చూపించడంలేదు. యూకే కంటే మెరుగైన వేతనాలు అందించే ఫ్రాన్స్, నెదర్లాండ్స్‌ను ఎంచుకుంటున్నారు. యూకేలో స్థానికులకు నైపుణ్యాలు పెంపొందిస్తామని ప్రభుత్వం గతంలో హామీ ఇచ్చింది. వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం ద్వారా విదేశీయుల అవసరాన్ని తగ్గిస్తామని ప్రధానమంత్రి కైర్ స్టార్‌మర్ గతంలో తెలిపారు. దాంతో అధిక నైపుణ్యాలు కలిగిన వారు ఆ దేశానికి వెళ్లకపోవడానికి ఇదో కారణంగా ఉంది. ఐటీ, ఇంజినీరింగ్ వంటి అత్యంత ఉత్పాదక రంగాల్లో ఇప్పటికే సిబ్బంది కొరత ఉంది. చాలా కంపెనీలు లేఆఫ్స్ పేరుతో ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఉన్నవారిపైనే ఎక్కువ పని ఒత్తిడి ఉంటోంది.

'తొందరపాటు నిర్ణయాలు తీసుకోం'

2021లో యూరోపియన్ యూనియన్ నుంచి విడిపోయినక నైపుణ్యం కలిగిన మానవ వనరులను ఆకర్షించడంలో వెనకబడువల్ల అధిపుతోందని ని యూకే ఇమ్మిగ్రేషన్ నిబంధనలను కఠినతరం చేసిందనే వాదనలున్నాయి. దీనిణులు చెబుతున్నారు. కరోనా కంటే ముందు యూకేలో ఉద్యోగం చేయడానికి 54 శాతం విదేశీయులు ఇష్టపడేవారని కొన్ని సర్వేలు నివేదించాయి. ఇదిలాఉండగా, ప్రభుత్వ విధానాల్లో మార్పులు తీసుకొస్తే నైపుణ్యాలు కలిగిన విదేశీయులు యూకే వైపు మొగ్గు చూపే అవకాశం ఉంది. దాంతోపాటు స్థానికంగా మెరుగైన జీవిన విధానానికి సరిపడే వేతనాలు అందించినా పరిస్థితిలో మార్పులు వస్తాయని కొందరు అభిప్రాయపడుతున్నారు.

## తెలుగు రాష్ట్రాలకు రెండు కొత్త వందేభారత్ రైళ్లు




హైదరాబాద్: భారతీయ రైల్వే వ్యవస్థ ఇటీవల అందుబాటులోకి తీసుకొచ్చిన వందే భారత్ రైళ్లు అనేక రాష్ట్రాల్లో పరుగులు పెడుతున్నాయి. ఈ సెమీ హైస్పీడ్ రైలులో ఛార్జీలు కొంచెం ఎక్కువైనా సరే, అత్యాధునిక టెక్నాలజీతోపాటు అనేక సౌకర్యాలు ఉండటంతో ప్రయాణికుల ఆదరణ పొందుతున్నాయి. ఈ క్రమంలోనే మరిన్ని రూట్లలో మరిన్ని వందే భారత్ రైళ్లను అందుబాటులోకి తీసుకువస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో మరో రెండు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు పరుగులు పెట్టనున్నాయి. మహారాష్ట్రలోని నాగ్‌పూర్ నుంచి సికింద్రాబాద్, చత్తీస్‌ఘడ్‌లోని దుర్గ్ జంక్షన్ నుంచి విశాఖపట్నం మధ్య ఈ రైళ్లు నడవనున్నాయి. ఈ నెల 16న ప్రధాని మోదీ తెలుగు రాష్ట్రాల్లో 2 కొత్త వందే భారత్ రైళ్లను ప్రారంభించనున్నారు. ఢిల్లీ తర్వాత హైదరాబాద్ నుంచే అత్యధికంగా వందేభారత్ రైళ్ల అనుసంధానత కలిగిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

## టీడీపీ భరత్, పల్లా.. మిమ్మల్ని ప్రజలు క్షమించరు: ఎంపీ విజయసాయిరెడ్డి



ఢిల్లీ: విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ విషయంలో కూటమి ప్రభుత్వం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయ సాయిరెడ్డి. ఈ క్రమంలో? గంటా శ్రీనివాసరావును మాదిరిగానే విశాఖ టీడీపీ ఎంపీ భరత్, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తాజాగా, ఎంపీ విజయ సాయిరెడ్డి ట్విట్టర్ వేదికగా..'విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటుపరం చేయాలనే కేంద్రం నిర్ణయానికి నిరసనగా అప్పటి తెలుగుదేశం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు 2021 ఫిబ్రవరిలో తన శాసనసభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆయన రాజీనామాను 2024 జనవరిలో స్పీకర్ ఆమోదించారు. అప్పటి గంటా శ్రీనివాసరావు గారిని ఆదర్శంగా తీసుకుని ప్రస్తుత వైజాగ్ పార్లమెంటు సభ్యుడు భరత్ మతుకుమల్లి, స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు వెంటనే రాజీనామా చేయాలి. వారు అలా రాజీనామా చేయకపోయినా, ప్రభుత్వంపై ఒత్తిడి చేయకపోయినా చరిత్ర వారిని ద్రోహులుగా, మోసగాళ్లుగా పరిగణిస్తుంది. ప్రజలు వారిద్దరినీ క్షమించరు. వారు చేసిన ద్రోహానికి వారిద్దరికీ గట్టి గుణపాఠం జనం చెబుతారు అంటూ కామెంట్స్ చేశారు. అయితే, నిన్న కూడా స్టీల్ ప్లాంట్ విషయంలో ఎంపీ విజయసాయిరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు హయాంలో వైజాగ్ స్టీల్ మూసివేత/ప్రైవేటీకరణ ప్రక్రియ మొదలైంది. బ్లాస్ట్ ఫర్నేస్-3 ను నిలిపివేయడం స్టీల్ ఫ్యాక్టరీ ఉద్యోగుల గొంతు కోయడమే. తెలుగు జాతికి ఇది అతి పెద్ద ద్రోహం. గతంలో చంద్రబాబు గారు ఇచ్చిన హామీలన్నీ యధావిధిగా గాలికి కొట్టుకుపోయినట్టే. ఈ సంక్షోభం సమయంలో ఆయన మౌనం ఎన్డీయే కేంద్రప్రభుత్వానికి ఉక్కు మంత్రిత్వ శాఖకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంగా భావించవచ్చు. కేంద్రంలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబు స్టీల్ ఫ్యాక్టరీని కొనసాగించే ప్రయత్నం చేయకపోవడం క్షమించరాని ద్రోహం. వేల మంది కార్మికుల జీవితాలు రోడ్డున పడ్డట్టే. స్టీల్ ఫ్యాక్టరీ ఆలంబనగా వైజాగ్ లో ఎగిసి పడిన ఒక ఆర్థిక వ్యవస్థ (ఎకానమీ) ఇక ఛిద్రమైనట్టే. చంద్రబాబు మోసాన్ని, కాపాడే శక్తి ఉన్నా నిర్లిప్తంగా ఉండటాన్ని రాష్ట్ర ప్రజలు క్షమించరు. టీడీపీ నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను కేంద్రానికి తాకట్టు పెట్టింది' అంటూ ఘాటు విమర్శలు చేశారు.

# ఎవరిని మభ్యపెట్టాలని ఈ చట్టాలు?

### ఇవీ మన కొత్త చట్టాలు-7




కొత్త న్యాయ చట్టాలను తీసుకు వచ్చామని ఆర్భాటంగా ప్రకటించి అమలుకు శ్రీకారం చుట్టిన కేంద్ర ప్రభుత్వం ఒక్క విషయాన్ని స్పష్టం చేయాలి: ఆ చట్టాలను ప్రభుత్వం కొత్తగా రూపొందించిందా లేక పాత చట్టాల నుంచి వివిధ అంశాలను స్వీకరించిందా?

ఎందుకంటే పేరుకు కొత్త చట్టాలే కాని వీటిలో అధిక భాగాలు పాత చట్టాల నుంచి కాపీ కొట్టినవేనని న్యాయశాస్త్ర కోవిదులు చాలా మంది ప్రకటిస్తున్నారు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ ప్రొఫెసర్ తరుణబ్ ఖైతాన్ ఈ చట్టాలను 'టర్ట్ ఇట్ ఇన్' అనే టెక్నాలజీని ఉపయోగించి పరిశీలించినప్పుడు బయటపడిన అంశాలు ఈ సందర్భంగా గమనార్హం.

1. భారతీయ న్యాయ సంహిత -2023లోని 83 శాతం అంశాలు ఇండియన్ పీనల్ కోడ్ 1860 (పాత బ్రిటిష్ చట్టం) నుంచి కాపీ, పేస్ట్ చేసిందే.

2. భారతీయ నాగరిక సురక్ష సంహిత- 2023ను అంతకు ముందున్న కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్-1973 నుండి 82 శాతం తీసుకున్నదే.

3. భారతీయ సాక్ష్య చట్టం-2023 అంతకుముందు అమ లులో ఉన్న ఇండియన్ ఎవిడెన్స్ చట్టం-1872 నుంచి 82 శాతం మక్కీకి మక్కీ కాపీ కొట్టినదే.

ఈ సందర్భంగా కాపీ కొట్టడం గురించి కొంత వివరణ చూద్దాం. నల్సార్ యూనివర్సిటీలో నేను పనిచేస్తున్న పుడు వేపా పార్థసారథి (వీపీ సారథి) అనే అద్భుతమైన ప్రొఫెసర్ ఉండేవారు. ఆయన సాక్ష్య చట్టంలో ప్రముఖ నిపుణుడు. మొత్తం చట్టం ఒక్కో అక్షరం, పదం, కామా, ఫుల్‌స్టాప్ వంటి అర్థాలను చక్కగా వివరించేవారు. ఓసారి జడ్జీలకు క్లాస్ చెబుతున్నారు. 'సాక్ష్య చట్టంలో ఇలా ఉంది సార్' అని ఓ వ్యాఖ్యానం ప్రతిపాదించారు ఓ జడ్జిగారు. వారు చాలా బాగా అధ్యయనం చేసిన జడ్జి గారు. అప్పుడు సారథిగారు 'మీరు ఈ కామా గురించి చూడాలి. అందువల్ల దాని అర్థం మారిపోతుంది' అని వివరించడంతో జడ్జి అవాక్కయ్యారు. అంత సునిశితంగా పరిశీలించే సారథిగారు మన పాత నేర చట్టాలపై తన అభిప్రాయాన్ని 'పాతదే అయినా మన సాక్ష్య చట్టాన్ని 90 శాతం సవరించాల్సిన అవసరం లేదు, కొన్ని మంచి సంస్క రణల అవసరం ఉంది' అని కుండబద్దలు కొట్టారు. ప్రతి పాఠాన్నీ సున్నితమైన హాస్యంతో కలిపి అద్భుతంగా క్రిమినల్ లా సూత్రాలను చెప్పేవారాయన. ఆయన కాపీ కొట్టే విషయంలో ఒక జోక్ చెప్పేవారు. ఓ విద్యార్థికి ఓ అంశం మీద 5 పేజీల వ్యాసం రాయాలని పరీక్ష పెట్టారు. ఆ విద్యార్థి ఎవరిదో పరిశోధనాపత్రంలోని విషయాలను చక్కగా దించేశాడు. కానీ పరిశోధనా పత్రం రాసిన స్కాలర్ పేరును మాత్రం ఎక్కడా పేర్కొనలేదు. అయితే ఆ పరీక్ష పేపర్ దిద్దుతున్న ప్రొఫెసర్ అది తన వ్యాసాన్ని కాపీ కొట్టి రాసిన జవాబుగా గుర్తించారు. ప్రశ్నకు 10 మార్కులకు గాను 8 మార్కులు ఇచ్చారు. విద్యార్థి 'సార్ నేను ఫెయిల్ అవుతాననుకున్నాను. మీరు 8 మార్కులు ఇచ్చారే ఆశ్చర్యం' అన్నాడా విద్యార్థి క్లాసులో. అందుకు 'నిజమే, అప్పట్లో మా ప్రొఫెసర్ నే రాసిన ఈ జవాబుకు చాలా తక్కువగా 4 మార్కులే ఇచ్చారు. ఇప్పటికీ నేనే కరెక్టు రాశానని నా నమ్మకం. అదే రాసిన నీకు నేను 8 మార్కులు ఇచ్చాను' అన్నారట ప్రొఫెసర్. దీంతో విద్యార్థి నోరెళ్ల బెట్టా డట. అటువంటి పార్థసారథిగారు ఇప్పుడు జీవించి లేరు. కానీ, ఆయన అభిప్రాయాలు మాత్రం నిలిచే ఉన్నాయి. ఇండియన్ ఎవిడెన్స్ చట్టాన్ని సవరించాల్సిన అవసరం లేనే లేదనీ, ఒకవేళ ఎవరైనా మార్చితే దాన్ని ప్రభుత్వాలు దుర్మార్గం చేయడానికే వాడతాయనీ ఆయన అనేవారు. ఎవిడెన్స్ చట్టాన్ని నేను కూడా బోధించే వాడిని. అందుకే నేను కొన్ని మార్పులు, సూచనలు చేశాను. సారథిగారు ఒక రోజంతా చదివి ఆలోచించి, మరునాడు నల్సార్‌లో నా గదికి వచ్చి, 'మీరన్నది కరెక్టే, కొన్ని మార్పులు చేయడం అవసరమే' అని ఒప్పుకోవడమే కాకుండా, తరువాత వచ్చే ఎడిషన్‌లో 'ప్రొఫెసర్ శ్రీధర్ సలహా ఇచ్చారు' అనిముందుమాటలో నా పేరు రాశారు. ఎంత గొప్పవ్యక్తి ఆయన! ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే, ఒకరి అభిప్రాయమో, లేక పుస్తకం, వ్యాసాల్లో ఉన్న విషయాలనో మనం ఉపయోగించి ఏమైనా రాసేటప్పుడు తప్పనిసరిగా సోర్స్‌ను ఉటంకించడం కనీస ధర్మం. ప్రొఫెసర్ పార్థసారథి చేసింది అదే. ఇంగితం ఉన్న ఎవరైనా చేయాల్సిందీ అదే! పాత బ్రిటిష్ కాలపు క్రిమినల్ చట్టాలను పూర్తిగా సంస్కరించుకునే బంగారంలాంటి అవకాశాన్ని ప్రభుత్వం, పార్లమెంట్, ఎంపీలు పూర్తిగా వదిలేసుకున్నారని మా నల్సార్ విశ్వవిద్యాలయం విద్యార్థి... ప్రస్తుతం ఢిల్లీలో ఉన్న 'నేషనల్ లా యూనివర్సిటీ' ప్రొ" అనూప్ సురేంద్రనాథ్ కూడా అభిప్రాయం వ్యక్తం చేశారు. దీన్నిబట్టి ఏమర్థమవు తోంది? ఎవరిని మభ్యపెట్టడానికి ఈ కొత్త నేర చట్టాలు?

# మేనల్లుడు ఏచూరి స్మరణలో..



అది 1952 ఆగస్టు 12వ తేదీ, చెన్నైలోని ఓ నర్సింగ్ హోం వెలుపల కారులో కూర్చుని ఉన్నాను. ఎదురు చూస్తున్నట్లుగానే శుభవార్త తెలిసింది. నా సోదరి కల్పకం మగబిడ్డకు జన్మనిచ్చింది. ఈ విషయం తెలిసి నేను ఎంతో సంతోషించా, ఆనందానికి అవధులు లేకుండా పోయింది. వెంటనే లోపలికి వెళ్లి మేనల్లుడిని చూసి, తనివితీరా నోరారా పలకరించాలని వెంటనే ముందుకు సాగాను. అయితే ఇక్కడనే ఆచార వ్యవహారాల చిక్కొచ్చిపడి, నా ఆత్రుతకు అడ్డుకట్ట పడింది. శిశువు రోహిణి నక్షత్రంలో అందులోనూ కృష్ణాష్టమి ఘడియల్లో పుట్టాడని తెలిపారు. ఈ రోజునే హిందూ పురాణేతిహాసాల మేరకు చూస్తే అప్పటి యుగంలో శ్రీకృష్ణుడు తన మేనమామ కంసుడిని సంహరించాడనే గాథ ఉంది. దీనిని పరిగణనలోకి తీసుకుని నేను సంప్రదాయం ప్రకారం వేచిచూడాల్సి వచ్చింది. ముందుగా నవజాత శిశువు ముఖారవిందాన్ని కొబ్బరి నీళ్ల గిన్నెలో చూపించారు. తరువాతనే నేను పసికందును చూశాను. స్పృశించాను. ఇది అప్పటి నా అనుభవం. ఇప్పటికీ సదా స్మరణీయం. పుట్టిన బిడ్డ ఆలనా పాలనా చూసుకోవడంలో నా సోదరికి, నా తల్లికి సాయం చేస్తూ వచ్చాను. ఓ విధంగా చూస్తే బాబును నా చిన్నతమ్ముడిగా భావించాను. ఓసారి ఏమి జరిగిందంటే ఎత్తుకుని తిరుగుతూ ఉంటే ఈ బాబు అనుకోకుండా కింద రాతిపై పడ్డాడు. అదృష్టవశాత్తూ ఏమీ కాలేదు. దెబ్బలు తగలలేదు. మెదడకు సంబంధించి కూడా క్లిష్టత ఏర్పడలేదు. బాబు కు ఏడు సంవత్సరాలు వచ్చేసరికి అంతవరకూ కవలలుగా ఉంటూ వచ్చిన మేమిద్దరమూ విడిపోవల్సి వచ్చింది. నా తల్లి వాడిని ఆప్యాయంగా చూసుకోవడం చూసి అప్పుడప్పుడు ఈర్ష కలిగేది. పైగా సీతారాం చిన్ననాట నా తల్లిని అమ్మా అంటూ పిలవడం, అమ్మమ్మ అనకపోవడం ఇవన్నీ గుర్తుకు వస్తుంటాయి.తెలుగు సాంప్రదాయం ప్రకారం బాబుకు మా తాత పేరు పెట్టారు. నా తల్లిదండ్రులకు వాడంటే ప్రాణంఅయింది. ఎప్పుడూ బాబు అంటూ ముద్దు చేసేవారు. అమాయకంగా అందంగా ఉండేవాడు. కొన్నిసార్లు వాడు ఏదైనా తప్పిదారి తప్పు చేస్తే నేను అందుకు తిట్లు, తన్నులు తినాల్సి వచ్చేది. అంతా బాబు అని పిలిచేవారు. వాడు పెరిగి పెద్ద అయ్యి, యువకుడిగా, అందగాడుగా నవ్వుతూ నవ్విస్తూ ఉండేవాడు. మనసుకు తగ్గట్లుగానే సున్నిత మాటల వ్యక్తి టెన్నిస్‌లో ఆరితేరాడు. ఓ దశలో టెన్నిస్ ప్లేయర్ అయిపోతాడా? అన్పించేది. ఇదే క్రమంలో చదువులో తిరుగుండే రకం కాదు. స్కూలు, కాలేజీ విద్యలోనే శభాష్ అన్పించుకుంటూ వచ్చాడు.ఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ యూనివర్శిటీలో విద్యార్థిగా చేరి ఆ తరువాత రాజకీయ రంగానికి అక్కడి నుంచే నాంది పలికాడు. ఇప్పటికీ అక్కడి ఆయన సమకాలీనులు జెఎన్‌యు ఏచూరి సీతారాంను నేను కన్పించినప్పుడు గుర్తు చేసుకుంటారు. అందరి పట్ల ఆదరణ ప్రేమతో ఉండేవాడని చెపుతూ ఉంటారు.దేశంలో 1975లో అత్యవసర పరిస్థితి దశలో సీతారాం అజ్ఞాతంలోకి వెళ్లాల్సి వచ్చింది. పోలీసులు అరెస్టు చేసేందుకు గాలింపులకు దిగారు. దీనితో ఆయన నాతో కర్నూలు లో ఉండటం మంచిదని నా తల్లిదండ్రులు చెప్పారు. అప్పట్లో నేను కర్నూల్‌లో ఉద్యోగంలో చేరాను. పెద్దలు చెప్పిన దానిలోని మంచిని గ్రహించి సీతారాంకు నచ్చచెప్పడానికి యత్నించాను. రాజకీయాలు, ఉద్యమాలు ఎందుకురా అని చెపుతూ వచ్చాను, అయితే ఎంత చెప్పినా వాడు వినలేదు సరికదా, ఓ దశలో నేను వాడి ప్రబోధాలకు లోనయి నేనే కమ్యూనిస్టు అయ్యే పరిణామం నుంచి తప్పించుకోగలిగాను. సర్వీసు నుంచి విరమణ తరువాత గత పది సంవత్సరాలుగా హైదరాబాద్‌లో ఉంటూ వస్తున్నాను.ఇక్కడికి వచ్చినప్పుడు మా ఇంట్లో ఉండేవాడు. ఇక్కడికి వచ్చి ఉండే రెండు మూడు రోజులు కొంచెం తీరిగ్గా గడిపేందుకు, కొద్దిలో కొద్దిగా రాజకీయ బాదరబందీ లేకుండా ఉండేందుకు వీలు దక్కేదని నేను ఇప్పటికీ అనుకుంటూ ఉంటాను. కొద్ది సంవత్సరాల క్రితం వాడి కుమారుడు చనిపోవడం విషాదకరం అయింది. అయితే ఈ బాధ తట్టుకుని ముందుకు సాగే నింపాదిని పొందేందుకు ధైర్యం సంతరించుకుని తిరిగి తన లక్ష్యం కోసం ముందుకు సాగాడు. దేశ సమగ్ర ప్రగతి దిశలో అంకితభావాన్ని సంతరించుకున్న లక్షణం సొంతం చేసుకుని ఆద్యంతం ఈ విశ్వాసంతోనే ముందుకు వెళ్లాడు. కుమారుడుగా, మనవడుగా, భర్తగా, తండ్రిగా, తాతగా ఆత్మీయతతో ఎంతగానో వ్యవహరించాడు. ఇక నేతగా పైగా కీలకమైన పార్టీ సారథ్య బాధ్యతలలో ఉంటూ కూడా కార్యదక్షతను చాటుకున్నాడు. దేశమంతా కొనియాడిన సందర్భాలు ఉన్నాయి. ఇతర దేశాల్లోనూ మెప్పు పొందారు. హిందూస్థాన్ టైమ్స్ పత్రికలో ఇప్పటివరకూ వస్తున్న లెఫ్ట్ హాండ్ డ్రైవ్ కాలమ్‌లో ఈ వ్యాస పరంపర ఇక సెలవు తీసుకుంటుందని ఇప్పుడిప్పుడే తెలిసివస్తూ ఉంది.

ఇక ఆయన గంభీర గొంతుక మొక్కవోని ధైర్యం, మాటకు చేతకు మధ్య అంకితభావం ఇవన్నీ ఇప్పుడు నిశ్శబ్దం సంతరించుకోవడం బాధాకరం అన్పిస్తుంది. సీతారాంను ప్రశంసించే గౌరవించే లక్షలాది మందిలో నేను కూడా ఒక్కడినే. ఆయన కన్నుమూత తరువాత నా వాట్సాప్, సామాజిక మాధ్యమాలకు వెల్లువెత్తుతున్న సహానుభూతి, సంతాపాలు, విషాదాలు ఇక్కడివి అక్కడివి అని కాదు, దేశవ్యాప్తం అయి ఉంటున్నాయి. ఖండాంతరాల నుంచి కూడా ఇదే వరుసలో సందేశాలు అందుతున్నాయి. ఈ వెల్లువచాలు ఆయన పట్ల అన్నింటికీ అతీతంగా నెలకొని ఉన్న అభిమానం ఎంతటి సమున్నతం అనేది తెలిసి వస్తుంది. సీతారాం పట్ల ఎంతటి గౌ భారవనీయవం ఏమిటనేది గ్రహించడం ఇప్పుడు నా వంతు అయింది. అభిమానం ఎంతటి అపారం అవుతుందనేది ఆయన తరువాత ఇప్పుడు నలుదిక్కుల నుంచి మనసును తాకుతున్న స్పందనలతోనే విదితం అవుతోంది. ఈక్రమంలో ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని వేడుకుంటున్నాను.

# వృద్ధుల పథకం.. ఆచరణే కీలకం



ఆదాయంతో సంబంధం లేకుండా 70 ఏళ్లు పైబడిన వృద్ధులందరికీ ఆరోగ్యబీమా కల్పించడానికి రూ.3,437 కోట్లతో కేంద్ర ప్రభుత్వం పథకాన్ని రూపొందించడం వృద్ధుల జీవితాల్లో కొత్త జవసత్వాలను సమకూర్చినట్టు అవుతుంది. ఈ పథకం వల్ల దాదాపు 4.5 కోట్ల కుటుంబాల్లోని 6 కోట్ల మందికి ప్రయోజనం కలుగుతుందని కేంద్రం ప్రకటించింది. అన్ని సామాజిక, ఆర్థిక వర్గాలకు చెందిన వృద్ధులకు ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన (ఎబిపిఎం జెఎవై)కింద రూ. 5 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా లభిస్తుందని, ఇప్పటికే ఆయుష్మాన్ భారత్ పరిధిలో ఉన్న వృద్ధులకు ఇప్పుడు రూ. 5 లక్షల అదనపు కవరేజి లభిస్తుందని, ప్రైవేట్ వైద్య ఆరోగ్య బీమా, కార్మిక రాజ్య బీమా కింద ప్రయోజనం పొందుతున్నవారు కూడా ఈ రూ. 5 లక్షల ప్రయోజనం పొందగలుగుతారని వివరించింది. ఈ విధంగా పథకం తీసుకురావడం మంచిదే కానీ ఆచరణే ముఖ్యం. ప్రభుత్వం తీసుకున్న శ్రద్ధాసక్తులపై ఈ ఆచరణ ఆధారపడి ఉంది. దేశంలో వృద్ధుల జనాభా అనూహ్యమైన రీతిలో పెరుగుతున్న నేపథ్యంలో కేంద్రం కల్పించే ఈ ఆరోగ్య సంక్షేమం వృద్ధులకు పెద్ద ఆసరా కల్పిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. యుఎన్ఎఫ్‌పిఎ ఇండియా ఏజింగ్ రిపోర్టు 2023 ప్రకారం 2021లో అరవై ఏళ్లు పైబడిన వృద్ధుల జనాభా శాతం మొత్తం జనాభాలో 10.1 శాతం వరకు ఉండగా, 2036 నాటికి 15 శాతానికి పెరుగుతుందని, శతాబ్ది చివరినాటికి దేశంలోని మొత్తం జనాభాలో 36 శాతానికి పైగా వృద్ధులు ఉంటారని అంచనాగా తెలుస్తోంది. అయితే వీరిలో చాలా మంది సుదీర్ఘ రోగాలతో సతమతమవుతున్నారు. ముఖ్యంగా డయాబెటిస్, బిసిలతో పాటు ఎక్కువ శాతం క్షయ రోగగ్రస్థులవుతున్నారు. భారత్‌లోని జాతీయ క్షయ వ్యాప్తి సర్వే 2021 ప్రకారం 55 ఏళ్లు దాటిన వృద్ధుల్లో ప్రతి లక్ష మందిలో 588 మంది క్షయ పీడితులవుతున్నారని బయటపడింది. అంటే జాతీయ సగటు వ్యాప్తి 316 కన్నా ఇది దాదాపు రెట్టింపు అని చెప్పవచ్చు. డయాబెటిస్, బిపిలకు తోడు క్షయ కూడా దాపురిస్తే అటువంటి వారికి క్షయ నివారణ సంక్లిష్టంగా తయారవుతోంది. ఔషధాల మోతాదు పెరగడమే కాక, దుష్ప్రభావాల సంభావ్యత మరింత పెరిగిపోతోంది. ఫలితంగా క్రమ పద్ధతిలేని చికిత్సతో బతుకు దుర్భరమై చివరకు మరణం సంభవిస్తోంది. కొందరు క్షయ పీడితులైన వృద్ధులకు తగిన సంపాదన కానీ ఆర్థిక వనరులు కాని లేక కుటుంబం ఆసరా కోల్పోయి జీవితంపై విరక్తిని పెంచుకుంటున్న పరిస్థితులు కూడా ఉంటున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో అయితే ఎక్కువ శాతం మంది వృద్ధులకు ఎవరి సహాయం ఉండడం లేదు. వీరికి వైద్య సమాచారం కూడా అందడం లేదు. తమంతట తాము ఆస్పత్రులకు వెళ్లి వైద్యసాయం పొందడానికి ఎన్నో వ్యయప్రయాసలకు గురికావలసి వస్తోంది. సాధారణంగా వృద్ధులు కోలుకోవడానికి పుష్టికరమైన ఆహారం అవసరం. కానీ ఆ విధంగా పోషించే అవకాశాలు చాలా మందికి సమకూరడం లేదు. 60 ఏళ్లు దాటిన వృద్ధులు చాలావరకు పని చేయలేని బలహీనులుగా ఉంటారు. 70 ఏళ్లు వారైతే ఎటూ కదలలేక మంచానికి అతుక్కుపోతుంటారు. ఏదైనా కొంత డబ్బు దాచుకుంటే ఫరవాలేదు. కొన్ని అవసరాలు తీరతాయి. లేదా అన్నిటికీ తమ కుటుంబీకులపై ఆధారపడడం మనసు చంపుకుని బతకవలసి వస్తుంది. వృద్ధుల కోసం సంక్షేమ పథకాలున్నా వారిని సరిగ్గా ఆదుకోలేక పోతున్నాయి. సామాజికంగా ఒంటరివారు కావడం, అనారోగ్యం పాలు కావడం తదితర పరిస్థితులను అధ్యయనంలోకి తీసుకున్న ప్రపంచ ఆరోగ్య సంస్థ వృద్ధాప్యాన్ని ప్రత్యేకంగా గుర్తిస్తోంది. ఈ విషయంలో ప్రపంచ దేశాలకు సూచనలు అందిస్తోంది. వృద్ధుల్లో క్షయవ్యాధి మరణాల రేటు యువకుల కన్నా ఆరు రెట్లు ఎక్కువగా ఉంటోంది. ఈ కేసుల్లో మూడొంతులు శ్వాసకోశ సంబంధితమైనవే. వృద్ధుల స్థితిగతులను మెరుగుపర్చడానికి ఆరోగ్య సంరక్షణ, ఆహార భద్రత, వసతి వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని కేంద్ర ప్రభుత్వం 1999లో జాతీయ ప్రణాళికను రూపొందించింది. కానీ ఇది కాగితాలకే పరిమితమైంది. వృద్ధుల సంరక్షణే ప్రధాన లక్షంగాయో ఎవరికీ 2007లో సీనియర్ సిటిజన్ యాక్టు రూపొందింది. కానీ ఇవెంతవరకు ఆసరా కల్పిస్తున్నా తెలియడం లేదు. రైలు ప్రయాణాల్లో వృద్ధులకు టికెట్ ఛార్జీ భారం పడకుండా అమలయ్యే రాయితీ విధానాన్ని కూడా మోడీ ప్రభుత్వం రద్దు చేసింది. పైగా దీని వల్ల రైల్వేకు ఆదాయం బాగా సమకూరుతోందని చెప్పుకొస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో 70 ఏళ్ల వృద్ధులకు రూ. 5 లక్షల వరకు వైద్య బీమా అందించడానికి రూపొందించిన ఆయుష్మాన్ భారత్ పథకం ఎంతవరకు ధీమా కల్పిస్తుందో చూడాలి.